ప్రజాశక్తి

ఆదివారం 1 సెప్టెంబర్ 2024 8 పేజీలు



గుంటూరు



పల్నాడు



మాచర్ల మండలంలో వాగు ఉధృతి



కుంచనపల్లి వద్ద నీట మునిగిన ఆకు మడులు

జల సంకెళ్లు!

- రికార్డు స్థాయిలో వానలు
- జనజీవనం అతలాకుతలం
- రహదారులపై ఎటుచూసినా నీరే
- దుకాణాలు, వ్యాపార సంస్థల మూత
- విద్యాసంస్థలకు ఆలస్యంగా సెలవు ప్రకటన

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

బంగాళాఖాతంలో వాయుగుండం ప్రభావంతో శుక్రవారం రాత్రి నుంచి శనివారం ఉదయం వరకు గుంటూరు,పల్నాడు జిల్లాల్లో భారీ వర్షాలు కురవగా శనివారం ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు అతి భారీ వర్షం కురిసింది. దాదాపు నెల రోజుల్లో కురవాల్సిన వర్షం కేవలం రెండు మూడు గంటల్లోనే కురిసింది. గుంటూరు తూర్పు మండలంలో 252.6 మిల్లీ మీటర్లు, పెదకాకానిలో 250.4, తాడికొండలో 228.8, చేబ్రోలులో 223, గుంటూరు వెస్టు 220,తుళ్లూరు 189.8, మంగళగిరి 170.8, తెనాలి 168.8, తాడేపల్లి 126.2, వట్టి చెరకూరు 109.0, కొల్లిపర 96.2, ఫిరంగిపురం 95 మిల్లీ మీటర్ల, కాకుమాను 92.6, మేడికొండూరు 88.6, పెదనందిపాడు 84,6,పత్తిపాడు 80.6,పొన్నూరు 67.4మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. జిల్లా మొత్తం మీద పగటి సమయంలో 12 గంటల వ్యవధిలో 147 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. శు 2లో

భారీ వర్షాలకు నలుగురి బలి

- ఉప్పలపాడులో ఉపాధ్యాయుడు, ఇద్దరు విద్యార్థులు మృతి
- మంగళగిరిలో కొండరాయి పడి వృద్ధురాలు దుర్మరణం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి



రాఘవేంద్రరావు



సారీస్



మాన్విక్

గుంటూరు జిల్లాలో భారీ వర్షాలు శనివారం నలుగురిని బలిగొన్నాయి. ఉదయం నవ్వుతూ పాఠశాలకు వెళ్లిన ఇద్దరు విద్యార్థులు, ఉపాధ్యాయుడు కొద్దిసేపటికే వరదనీటిలో కొట్టుకుపోయి విగతజీవులై ఇంటికి చేరారు. ఒకే ప్రాంతంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు మృతి చెందిన ఘటన ఉప్పలపాడులో తీవ్ర విషాదాన్ని నింపింది. కొన్ని నిమిషాల్లో ఇంటికి చేరొచ్చని ఆహ్లాదకరమైన వాతావరణంలో వస్తున్న వీరికి వర్షం మృత్యువురూపంలో వచ్చింది. ఉధృతంగా ప్రవహిస్తున్న వాగును తప్పించుకోబోయి మత్యువు ఒడిలోకి చేరుకున్నారు. అక్కడ గ్రామస్తులు చూస్తుండగానే ఈ సంఘటన జరగటం.. అంతా నిమిషాల వ్యవధిలోనే ముగ్గురు మృతి చెందటంతో గ్రామస్తులు జీర్ణించుకోలేకపోతున్నారు.

మంగళగిరి రూరల్ మండలం ఎర్రబాలేనికి చెందిన నడింపల్లి రాఘవేంద్ర(38) నంబూరు సమీపంలోని వివా స్కూల్లో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. ఇటీవల ఆయన ఎర్రబాలెంనుండి ఉప్పలపాడులో నివాసం ఉండేందుకు వచ్చారు. తను పనిచేస్తున్న స్కూల్‌కు ఉప్పలపాడు దగ్గరగా ఉండటంతో ఆయన ఈఊరికి 2లో

వర్షాలతో నష్టపోయిన వారిని ఆదుకోవాలి : సిపిఎం

ప్రజాశక్తి-గుంటూరు

రెండ్రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు జిల్లా వ్యాప్తంగా వివిధ పంటలు దెబ్బతినటమే కాకుండా పల్లపు ప్రాంతాలన్నీ జలమయమై చెరువులను తలపిస్తున్నాయని, ప్రభుత్వం వెంటనే స్పందించి సహాయక చర్యలు చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు శనివారం ఒక ప్రకటనలో కోరారు. తెనాలి ప్రాంతంలో వెదపెట్టిన వరి చేలు నీటితో మునిగిపోయాయని, పత్తి పంటకు కూడా నష్టం వాటిల్లే పరిస్థితి వచ్చిందని పేర్కొన్నారు. వ్యవసాయ శాఖాధికారులు వర్షాల వల్ల నష్టపోయిన పంటనష్టాన్ని అంచనా 2లో

జలదిగ్బంధంలో కాజ టోల్ ప్లాజా

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్



భారీ వర్షాల కారణంగా ఎన్నడు లేని విధంగా మంగళగిరి నియోజకవర్గంలో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రధానంగా జాతీయ రహదారిపై ఉన్న కాజ టోల్ ప్లాజా జలదిగ్బంధంలో చిక్కుకుని రవాణా స్తంభించిపోయింది. గుంటూరు వైపు నుండి విజయవాడకు విజయవాడ, మంగళగిరి వైపు నుండి గుంటూరుకు వెళ్లే వాహనాలను ఎక్కడకక్కడ నిలిపివేశారు. టోల్ 2లో

సహాయక చర్యల కోసం కంట్రోల్ రూమ్‌లు : కలెక్టర్లు

2లో



వాదులాడుకుంటున్న టిడిపి, వైసిపి కార్పొరేటర్లు

2లో

లీజులపై వైసిపిలో చీలిక

- బాలకుటీర్‌పై ప్రతిష్టంభన - కౌన్సిల్‌లో పలు ప్రతిపాదనలు వాయిదా
- అవుట్ సోర్సింగ్ నియామకాలపై అసంతృప్తి - వాడీవేడిగా ప్రత్యేక సమావేశం

భారీ వర్షాలకు నలుగురి బలి

(మొదటి పేజీ తరువాయి)

వచ్చారు. ఇక్కడ నుండి ప్రతిరోజు వివా స్కూల్‌కి వెళ్లొస్తున్నారు. అదే గ్రామానికి చెందిన ఇద్దరు విద్యార్థులైన కోడూరి మాన్విక్ (9), పసుపులేటి సౌరిస్ (8) వివా స్కూల్లో ఒకరు 4 వ తరగతి, మరొకరు 2వ తరగతి చదువుతున్నారు. శనివారం విద్యార్థులు పాఠశాలకు చేరుకున్నారు. భారీ వర్షం కురవడంతో పాఠశాలకు సెలవు ఇచ్చారు. ఇంటికి వెళ్తున్న ఉపాధ్యాయుడు రాఘవేంద్ర కారులో అదే వీరిద్దరూ ఎక్కారు. ఉప్పలపాడు శివారులోని వాగు మరింత ఉధృతంగా ప్రవహిస్తోంది. ఈ వాగు గుండా గుంటూరు నుండి వర్షపు నీరు భారీగా వెళుతుంది. ఉదత ప్రవాహాన్ని అంచనా వేయకుండా ఉపాధ్యాయ రాఘవేంద్ర కారుని ముందుకు నడపడంతో కారు డ్రెయిన్‌లో పడి కొట్టుకుపోయింది. 60 మీటర్ల దూరంలో కొట్టుకుపోవడంతో అందులో ఉన్న ముగ్గురూ ఊపిరాడక మృతి చెందారు. గమనించిన స్థానికులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. కారును తాడు కట్టి బయటికి లాగి, అద్దాలు పగలగొట్టి అందులో ఉన్న వారిని బయటికి తీశారు. అప్పటికే ముగ్గురు మృతి చెందారు. ఇదిలా ఉండగా భారీ వర్షాలు, ఈదురు గాలుల కారణంగా మంగళగిరి పట్టణంలోని కొత్తపేటలో కొండరాయి విరిగిపడి నాగరత్నం అనే వృద్ధురాలిపై పడటంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందారు. సంఘటనా స్థలాన్ని కార్పొరేషన్ అధికారులు, పోలీసులు సందర్శించారు. ముగ్గురు మృతి తమను దిగ్భ్రాంతికి గురిచేసిందని కేంద్ర గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, పొన్నూరు ఎమ్మెల్యే దూళిపాళ్ల నరేంద్ర కుమార్ ఆవేదన వెలిబుచ్చారు. మృతులకు నివాళులు అర్పిస్తూ, వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

జలదిగ్బంధంలో కాజ టోల్ ప్లాజా

(మొదటి పేజీ తరువాయి)

ప్లాజా వద్ద వర్షపు నీరు పెద్ద ఎత్తున చేరటంతో వాహనదారులు, ప్రజల్ని పోలీసులు అప్రమత్తం చేశారు. రూరల్ ఎస్సై సిహెచ్ వెంకట్ పోలీస్ సిబ్బంది విధుల్లో పాల్గొని సహాయక చర్యలను చేపట్టారు. ప్రజల్ని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. పలు వాహనాలు నీట మునగరంతో ప్రజలు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఫలితంగా గంటలు తరబడి ట్రాఫిక్ రద్దీ ఏర్పడింది. చినకాకాని ఎన్‌ఆర్‌ఐ వైద్యశాల వద్ద వర్షపు నీరు భారీగా రోడ్లపైకి చేరటంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. మంగళగిరి నుంచి గుంటూరు వైపు వెళ్లే వాహనాలు, గుంటూరు నుండి మంగళగిరి వైపు వెళ్లే వాహనాలను పోలీసులు నిలిపివేశారు. నిడమర్రులోని చెరువుకు గండి పడి ఇళ్లల్లోకి నీరు చేరింది. ఆత్మకూరులోనూ ఇళ్లల్లోకి వర్షపు నీరు చేరడంతో ప్రజలు బిక్కుబిక్కుమంటున్నారు. ఇప్పటం రోడ్డులోని పానకాల స్వామి నగర్లో ఇళ్లల్లోకి విషసర్పాలు సంచరించడంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. పెదవడ్లపూడి చిన్నకాకాని, ఎర్రబాలెం, నవులూరు తదితర గ్రామాల్లో శివారు కాలనీలు నీటిలో చిక్కుకున్నాయి.

వర్షాలతో నష్టపోయిన వారిని ఆదుకోవాలి : సిపిఎం

(మొదటి పేజీ తరువాయి)

వేసి ఆదుకోవాలని కోరారు. వాగులు, పంట కాల్వల కట్టలు తెగిపోయాయని, యుద్ధ ప్రాతిపదికన వాటిని బాగుచేయాలని కోరారు. పట్టణాలు, గ్రామాల్లో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయని, ఇళ్లల్లోకి నీరు వచ్చిందని తెలిపారు. నీరు ఎక్కువ రోజులు నిలబడితే అంటు వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, నీటిని అవసరమైతే మోటర్లతో తొలగించాలని, బ్లీచింగ్ చల్లించాలని, తాగు నీటిని క్లోరినేషన్ చేయాలని కోరారు. డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండటంతో నీరంతా రోడ్లపైనే ఉందని, సహాయ చర్యలు చేపట్టాలని కోరారు.

ప్రజాశక్తి-తెనాలిరూరల్



మండలంలోని తేలప్రోలులో నీట మునిగిన పొలాలను రైతుసంఘం గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివసాంబిరెడ్డి, రైతులు పరిశీలించారు. హయ్యర్‌పేటకు చెందిన యువ రైతు వంపుగళ్ల సుమంత్ కౌలు వేసిన 25 ఎకరాలు పూర్తిగా నీటమునిగింది. ఎకరానికి రూ.25 వేలు పెట్టుబడి పెట్టామని రైతు ఆవేదన వ్యక్తంచేశారు. గతంలో వానలు కారణంగా వెద పద్ధతిలో వేసిన ఏకరం వరికి రూ.10 వేలు చొప్పున పెట్టుబడి పెట్టామన్నారు. తేలప్రోలుకు చెందిన వేజెండ్ల రోశయ్య మాట్లాడుతూ మునిగిన పొలాన్ని చూసి తనకు కన్నీరు ఆగడం లేదన్నారు. వారం రోజుల క్రితం ఆయిల్ ఇంజన్ పెట్టి ఎనిమిదెకరాలు తడిపానని, రూ.50 వేలతో ఎరువులు చల్లామని వివరించారు.

లీజులపై వైసిపిలో చీలిక

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

గుంటూరు కార్పొరేషన్‌లోని రిజర్వు స్థలాల లీజుల అంశంపై శనివారం జరిగిన మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు అధ్యక్షతన నగరపాలక సంస్థ ప్రత్యేక కౌన్సిల్ సమావేశంలో వాడీవేడిగా సాగింది. పలు సంస్థలకు లీజుల వ్యవహారంపై వైసిపిలో చీలిక వచ్చింది. వైసిపి కార్పొరేటర్లు మల్లవరపు రమ్య, అజయ్, పలువురు మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా లీజు గడువు పొడిగిస్తే కౌన్సిల్ రద్దు అవుతుందని, మీ స్వార్థం కోసం మా జీవితాలు ఎలా పణంగా పెడతామని ప్రశ్నించారు. కోర్టు తీర్పులు, మునిసిపల్ శాఖ ఉన్నతాధికారులు ఇచ్చిన ఆదేశాలకు భిన్నంగా లీజులు ఎలా పొడిస్తారని ప్రశ్నించారు. కార్పొరేషన్‌లో ఎన్నో స్థలాలు అన్యాక్రాంతం అవుతున్నాయని, లీజు సక్రమంగా చెల్లిస్తున్న వారిని కొనసాగిస్తే తప్పేముందని టిడిపి కార్పొరేటర్లు వేముల పల్లి శ్రీరాం ప్రసాద్, నూకవరపు బాలజీ, మానం పద్మశ్రీ, ఈరంటి వరప్రసాద్ బాబు ప్రశ్నించారు. ఒకదశలో ఈ అంశంపై టిడిపి, వైసిపి కార్పొరేటర్ల మధ్య వాగ్వావాదం తలెత్తి మేయర్ పోడియం ముందుకు దూసుకువెళ్లి పరస్పరం వాదులాడుకున్నారు. ఈ అంశంపై కమిషనర్ పులిశ్రీనివాసులు మౌనం వహించగా డిప్యూటీ కమిషనర్, సిటీప్లానర్ ముక్తసరిగా సమాధానాలిచ్చారు.

ఎమ్మెల్సీ అప్పిరెడ్డి గ్రూపునకు చెందిన పలువురు కార్పొరేటర్లు టిడిపి కార్పొరేటర్లతో కలిసి లీజుల పొడిగింపునకు ఆమోదం తెలపాలని కోరగా డిప్యూటీ మేయర్ బాల వజ్రబాబు వర్గం కార్పొరేటర్లు తీవ్రంగా వ్యతిరేకించారు. బాల వజ్రబాబు ఆధ్వర్యంలో పలువురు వైసిపి కార్పొరేటర్లు వెంకటేశ్వర బాలకుటీర్ విద్యా సంస్థకు లీజు పొడిగింపును వ్యతిరేకించారు. నిబంధనలకు విరుద్ధంగా, న్యాయస్థానాలకు తీర్పులకు భిన్నంగా, మునిసిపల్ పరిపాలనాశాఖ ఉత్తర్వులను అనుసరించి బాలకుటీర్ విద్యా సంస్థకు లీజు పొడిగించడం సహేతుకం కాదని బాల వజ్రబాబు స్పష్టం చేశారు. ఇందుకు సంబంధించిన పలు రికార్డులను ఆయన ప్రస్తావించి అధికారులకు అందచేశారు. ఇప్పటి వరకు బాలకుటీర్ కార్పొరేషన్‌కు రూ.49 కోట్లు చెల్లించాల్సి ఉందని తెలిపారు. 25 ఏళ్లకు మించి ఏ సంస్థకూ మునిసిపల్ స్థలాలు లీజుకు ఇవ్వరాదని ఉన్నత న్యాయస్థానాలు ఇచ్చిన తీర్పులను ఆయన ఉటంకించారు.

అంతకు ముందు ఎమ్మెల్సీ లక్ష్మణరావు మాట్లాడుతూ బాలకుటీర్ విద్యా సంస్థకు లీజు పొడిగిస్తూనే వారికి కొన్ని ఆంక్షలు పెట్టవచ్చునని అన్నారు. పేద విద్యార్థులకు ఉచిత విద్య అందించాలన్నారు. విద్యా హక్కు చట్టం కింద 25 శాతం మంది అత్యంత నిరుపేదలకు, అణగారిన వారికి అవకాశం కల్పించాలన్నారు. ప్రస్తుతం చెల్లిస్తున్న లీజును పెంచాలన్నారు. వైసిపి కార్పొరేటర్లు మాట్లాడుతూ కార్పొరేట్ విద్యా సంస్థ మాదిరిగానే ఫీజులు తీసుకుంటున్నారని కానీ పేద వారికి, ఎస్.సి.ఎస్‌టి, బిసి మైనార్టీ విద్యార్థులకు రాయితీలు ఇవ్వడం లేదన్నారు. కార్పొరేటర్లుకు, కార్పొరేషన్ దిగువ తరగతి ఉద్యోగుల పిల్లలకు, కార్పొరేషన్ పాఠశాలల్లో చదవే విద్యార్థులకు రాయితీ ఇవ్వాలన్నారు. మేయర్ మాట్లాడుతూ బాలకుటీర్ సంస్థకు లీజు పొడిగింపు విషయంలో భిన్నాభిప్రాయాలు వచ్చాయన్నారు. మార్కెట్ విలువ, రిజిస్ట్రేషన్ విలువ ఆధారంగా లీజు ధర నిర్ధారణ చేసేందుకు ప్రభుత్వానికి నివేదిస్తామని, ఈ ప్రతిపాదనను కార్పొరేషన్ ఆమోదించడం లేదని, అలా అని తిరస్కరించడం లేదని, వాస్తవ పరిస్థితులు రాష్ట్ర ప్రభుత్వానికి పంపుతామని తెలిపారు. ఎమ్మెల్యే నశీర్ అహ్మద్ మాట్లాడుతూ లీజుల పొడిగింపుపై న్యాయ నిపుణుల అభిప్రాయం తీసుకోవాలన్నారు. ఎమ్మెల్యే గల్లా మాధవి మాట్లాడుతూ లీజు గడువును పెంచుతూ లీజు సొమ్మును పెంచాలన్నారు. ప్రతిపక్ష నాయకుడు కోవెలమూడి రవీంద్ర మాట్లాడుతూ నిబంధనలు, న్యాయస్థానాలు తీర్పులున్నా ప్రజాస్వామ్యంలో ప్రజల నిర్ణయం మేరకు తీర్మానాలు చేయాలాన్నారు. ఇందుకోసం గతంలో ఎన్నోసార్లు చట్టసవరణ జరిగిందన్నారు. పేద వారికి సీట్లు ఇవ్వాలని, విద్యా హక్కు చట్టం అమలు చేయాలని షరతులు పెట్టవచ్చునని తెలిపారు. అంతకు ముందు ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల నియామకం వ్యవహారంపై పెద్ద దుమారం చెలరేగింది. ఇష్టారాజ్యంగా నియామకాలు చేస్తున్నారని వైసిపి కార్పొరేటర్లు ఆరోపించారు. ఎవరి సిఫార్సుతో ఎవరిని నియమించారో.. వారు ఏ పని చేస్తున్నారో వివరాలు ఇవ్వాలన్నారు. నియామకాల్లో రిజర్వేషన్లుపాటించడంలేదని విమర్శించారు. సమావేశంలో ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం, ఎమ్మెల్యే బి.రామాంజనేయులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



దుగ్గిరాల మండలంలో నీట మునిగిన పొలాలు

జల సంకెళ్లు!

(మొదటి పేజీ తరువాయి)

క్రవారం ఉదయం 8 గంటల నుంచి శనివారం ఉదయం 8 గంటల వరకు దుగ్గిరాలలో 140.8, మంగళగిరిలో 110.6, తాడికొండలో 104.2, తాడేపల్లిలో 124.8, తుళ్లూరులో 118.2, గుంటూరు తూర్పులో 96, తెనాలిలో 90. 4 , పశ్చిమలో 88.6, పెదకాకానిలో 88.6 వర్షం కురిసింది.

గతరెండు రోజుల కాలంలో కురిసిన వర్షంతో జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో వాగులు, వంకలు, కాల్వలు పొంగి ప్రవహించాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా ఒకే రోజు ఇంత భారీ వర్షం ఇటీవల కాలంలో ఎప్పుడూ నమోదు కాలేదని అధికార వర్గాలు తెలిపాయి. భారీ నుంచి అతి భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాలు వరద వచ్చి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. గుంటూరు-అమరావతి-తాడికొండ-తుళ్లూరు మార్గాల్లో కొండవీటి వాగు, కోటేళ్లవాగులతో రాకపోకలు నిలిచిపోయాయి. పల్నాడు జిల్లాలో వాగులు పొంగుతున్నాయి. పులిచింతల ఎగువన, దిగువన భారీగా వర్షం కురవడంతో ప్రకాశం బ్యారేజికి ఆదివారం ఉదయానికి 4 లక్షల క్యూసెక్కుల నీరు వస్తోందని అధికారులు మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేశారు.

రికార్డు స్థాయిలో భారీ వర్షం కురవడంతో జనజీవనం అతాలాకుతలం అయింది. ఇళ్ల నుంచి బయటకు వచ్చిన వారు తిరిగి వెళ్లడానికి నానా తంటాలుపడ్డారు. రహదారులపై ఎటుచూపినా నీరు భారీగా ప్రవహించడంతో వాహనాల రాకపోకలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. దుకాణాలు, వ్యాపార సంస్థలు మూసివేశారు. కొన్ని కార్యాలయాలకు అర్థాంతరంగా సెలవు ప్రకటించారు. వాతావరణ శాఖ హెచ్చరికలను పట్టించుకోని జిల్లా యంత్రాంగం విద్యాసంస్థలకు ఆలస్యంగా సెలవును ప్రకటించడంతో శనివారం ఉదయం విద్యార్థులను జోరు వానలోనేచాలా మంది పాఠశాలలకు తీసుకువెళ్లారు. 8 గంటల తరువాత సెలవు ప్రకటించడం వల్ల భారీ వర్షంలోనే విద్యార్థులు ఇంటికి వెళ్లడానికి ఇబ్బందులు పడ్డారు. ఈ క్రమంలో ఉపాధ్యాయుడు, ఇద్దరు విద్యార్థులు ప్రయాణిస్తున్న కారు కొట్టుకుపోయి ముగ్గురు మృతి చెందిన ఘటన పెదకాకాని మండలం ఉప్పలపాడు వద్ద జరిగింది. భారీ వర్షంతో పంట నష్టమూ ఎక్కువగా ఉంటుందని భావిస్తున్నారు. దాదాపు లక్ష ఎకరాల్లోకి వర్షం నీరు చేరిందని అంచనా. వర్షం నీరు బయటకుపోతే కానీ పైర్లకు ఎంత నష్టం జరిగింది. ఏ పైరు ఎంత నిలదొక్కుకోగలదో అంచనా వేయగలని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు.

సహాయక చర్యల కోసం కంట్రోల్ రూమ్‌లు : కలెక్టర్లు

ప్రజాశక్తి-గుంటూరు

భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు ఇబ్బంది లేకుండా అవసరమైన అన్ని ముందస్తు జాగ్రత్త, సహాయక చర్యలను అధికారులతో నిరంతరం పర్యవేక్షిస్తూ పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి శనివారం తెలిపారు. శుక్రవారం ఉదయం నుంచి మోస్తరుగా, శనివారం ఉదయం నుంచి భారీగా కురుస్తున్న వర్షాలు నేపథ్యంలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో అన్ని శాఖల అధికారులను అప్రమత్తం చేశామన్నారు. పెదకాకాని మండలం, ఉప్పలపాడు వద్ద వాగులోకి కారు కొట్టుకుపోయి మరణించిన నడింపల్లి రాఘవేంద్రరావు (38), పసుపులేటి సౌదీష్ (8) కోడూరి మన్విత్ (9), మంగళగరి కొత్తపేటలో కొండచరియలు విరిగి రుక్క నాగరత్తమ్మ (88) మరణించిన ఘటనలపై ఃతీబస్త్ర చంద్రబాబు తీవ్ర విచారం వ్యక్తం చేశారన్నారు. బాధిత కుటుంబానికి అండగా ఉండాలని ఒక్కొక్కరికి రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రభుత్వం తరుపున ప్రకటించిందన్నారు. జిల్లాలో లోతట్టు ప్రాంతాల్లో ఉన్నవారిని పునరావస కేంద్రాల్లోకి తరలించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. పునరావాస కేంద్రాల్లో భోజనం, సురక్షితమైన త్రాగునీరు అందించటంతో పాటు, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచామని చెప్పారు. ఇప్పటికే తాడేపల్లి, మంగళగిరి, పెదకాకాని, ప్రత్తిపాడు, దుగ్గిరాల మండలాల్లో లోతట్టు ప్రాంతాల్లోని దాదాపు 500 మందిని పునరావాస కేంద్రాలకు తరలించినట్లు తెలిపారు. గుంటూరు నగరంలోనూ పునరావస కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు.

జాతీయ రహదారి ఖాజా టోల్ ప్లాజ్ వద్ద నిలిచిపోయిన వర్షం నీరు ఎన్‌హెచ్ , ఎంటీఎంసీ అధికారులు డ్రెయిన్లలోకి మళ్ళించి జాతీయ రహదారిపై రాకపోకలను పునరుద్ధరించినట్లు తెలిపారు. నియోజకవర్గ, మండలస్థాయి ప్రత్యేక అధికారులు స్థానిక అధికారులను సమన్వయం చేసుకొని ముందస్తు జాగ్రత్త చర్యలు, సహాయక చర్యలు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. కలెక్టరేట్‌లో, తెనాలి సబ్ కలెక్టర్ కార్యాలయం, గుంటూరు ఆర్డీవో కార్యాలయం, ఎంటీఎంసీ, తెనాలి, పొన్నూరు మున్సిపాల్టీలలో, అన్ని తహశీల్దారు కార్యాలయాల్లో 24 గంటలు పనిచేసే ప్రత్యేక కంట్రోల్ రూంలు ఏర్పాటు చేశామని తెలిపారు. సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా పారిశుధ్య కార్యక్రమాలతో పాటు వైద్యారోగ్యసిబ్బంది అందుబాటులో ఉండేలా అప్రమత్తం చేశామని చెప్పారు. ప్రత్యేక వైద్యశిబిరాలు జిల్లాలోని కొల్లిపర, దుగ్గిరాల, తాడేపల్లి, తుళ్ళూరు, ప్రత్తిపాడు, మంగళగిరి మండలాల్లోని 16 వరద ప్రభావిత గ్రామల్లో పరిస్థితిని ప్రత్యేక దృష్టి పెట్టి నిరంతరం సమీక్షిస్తామన్నారు. విద్యుత్ తీగలుతెగి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని కరెంట్ సమస్యలపై ఫిర్యాదు వచ్చిన వెంటనే అధికారులు స్పందించాలని ఆదేశించారు. వర్షాలు తగ్గేవరకు అత్యవసరం అయితే తప్ప బయటకు రావద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వరద నీరు ప్రవహిస్తున్న లోలెవల్ చప్టాలు, వర్షం నీరు ఉధృతంగా ప్రవహిస్తున్న డ్రెయిన్లు, కాలువల సమీపంలోని రహదారులపై ప్రజలు ప్రయాణించరాదన్నారు. వర్షాలు వలన ఇబ్బందులు కలిగితే సహాయం కోసం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం 0863 2234014, 9849904013కు సప్రందించాలని సూచించారు.

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా రానున్న మూడ్రోజులపాటు భారీ వర్షాలకు అవకాశం ఉందని, యంత్రాంగం అప్రమత్తంగా ఉండి అన్ని రకాల ముందు జాగ్రత్తలనూ తీసుకోవాలని అధికారులను పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆదేశించారు. జిల్లా అధికారులు, మండల నోడల్ అధికారులు, ఆర్‌డిఓలు, తహశీల్దార్లతో కలెక్టరేట్ నుండి శనివారం ఉదయం టెలీకాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ప్రాణ, ఆస్తి, నష్టాలు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జిల్లా స్థాయితోపాటు, డివిజన్, మండల స్థాయిలో కూడా కంట్రోల్ రూములను ఏర్పాటు చేయాలన్నారు. కాల్వలు కల్వర్టుల వద్ద కాపలా ఉంచాలని, నీరు పారే సమయంలో వాటిపై నుంచి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. రిజర్వాయర్ల నుంచి నీరు విడుదల చేసేముందు రెవెన్యూ అధికారులకు ముందస్తుగా సమాచారం ఇవ్వాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. ఆసుపత్రుల్లో మందులు, అవసరమైన సామగ్రి సిద్ధంగా ఉంచాలన్నారు. జిల్లా స్థాయిలో పర్యవేక్షణకు కంట్రోల్ రూమ్ నంబర్ : 08647252999, 9154959292 ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

పేదవాడికి భరోసా సామాజిక భద్రత పింఛన్లు

చినరావూరు తోటలో పింఛన్లు పంపిణీ చేసిన మంత్రి మనోహర్

పలుచోట్ల భారీ వర్షంలోనూ పంపిణీ

ప్రజాశక్తి - తెనాలి


పేదవాడికి భరోసా నిచ్చేందుకే సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీ అని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం ఆయన పట్టణంలోని చినరావూరు తోటలో ప్రారంభించారు. అలాగే 15, 16, 17, 18 వార్డులలో, రూరల్ గ్రామం జగ్గడిగుంటపాలెం నందివెలుగు, కాజీపేట గ్రామాలలో పింఛన్ల పంపిణీ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తుందన్నారు. సెప్టెంబర్ ఒకటిన చెల్లించాల్సిన పింఛన్లు ఆరోజు ఆదివారం కావడంతో పేదలు ఇబ్బంది పడకూడదన్న సంకల్పంతో ఒకరోజు ముందుగానే పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో మనోహర్ సతీమణి డాక్టర్ మనోహరం, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్ : జోరు వానలో యం టి ఎం సి పరిధిలోని కుంచనపల్లి గ్రామ సచివాలయ అధికారులు లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి మరీ పింఛన్లు అందజేశారు. ఈ కార్రృమాన్ని టిడిపి గ్రామ అధ్యక్షులు కానుగోలు కోటేశ్వరరావు, జన సేన గ్రామ అధ్యక్షులు మేకల రాజా ప్రారంభించారు. ముందురోజే నగదు అందచేయటంతో పలువురు లబ్ధి దారులు ఆనందం వ్యక్తం చేసారు.

ప్రజాశక్తి - తుళ్లూరు

కుండపోతగా వర్షం కురుస్తున్నా అధికారులు ఫించన్లు పంపిణీ చేశారు .స్థానిక దళితవాడలో శనివారం ఇంటింటికీ తిరిగి ఎన్టీఆర్ భరోసా ఫించన్లతో పాటు భూమిలేని నిరుపేదలకు ఇచ్చే అమరావతి సామాజిక ఫించన్లు అందజేశారు .కార్యక్రమంలో సచివాలయ సిబ్బందితో పాటు టిడిపి నాయకులు మేరిగ నాగేశ్వరరావు(బుజ్జి),జెట్టి నరసింహారావు,తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - చేబ్రోలు : భారీ వర్షం, చలిలో కూడా సచివాలయ ఉద్యోగులు సామాజిక భద్రత పెన్షన్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎం పి డి ఓ బాబురావు, తహసిల్దార్ శ్రీనివాస శర్మ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 95శాతం పెన్షన్లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.



నందివెలుగులో పింఛన్లు పంపిణీ చేస్తున్న మనోహర్

గుంటూరులో పింఛన్ల పంపిణీలో పాల్గొన్న కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు

నగరంలో శనివారం చేపట్టిన సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో నగర కమిషనర్ పులి శ్రీనివాసులు పాల్గొన్నారు. ఉదయం 6 గంటలకే కమిషనర్ పలువురుకి స్వయంగా పెన్షన్లు అందచేశారు.

IN THE HON'BLE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE (SENIOR DIVISION) AT NARASARAOPET
A.S. No. 196/2024

Between :
State Bank of India (Agrl. Development Branch) Prakash Nagar, rep its Branch Manager ..... Appellant / Plaintiff
AND
1. Muppalla Venkata Krishna Rao
2. Pushpavathi Cold Storage Pvt. Limited, rep by its Managing Director
.... Respondents/ Defendants

To,
R1 : Muppalla Venkata Krishna Rao S/o Venkateswarlu, Hindu, aged about 45 years, Agriculturist, R/o Yellamanda Village, Narasaraopet Mandal, Palnadu Dist. JCJC Narasaraopet.

పై నెంబరు గల అప్పీలులో మీకు ఎన్నిసార్లు అపీలు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేస్తున్నారని ఉద్దేశ్యపూర్వకంగా తీసుకోకపోవటం వలన కోర్టువారు, ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు అపీలు నోటీసులు కోర్టువారు జారీ చేసియున్నారు. కనుక వాయిదా ది. 3-9-2024న మీరు గానీ, మీ వకీలు ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో మిమ్మల్ని పరోక్షంగా తీర్మానించబడును.

(బై ఆర్డర్ ఆఫ్ కోర్ట్)

వాయిదా : 03-09-2024

జి.సుధీర్‌కుమార్,
అడ్వకేట్,
నరసరావుపేట.



వల్లూరి చెరువు సమస్యపై స్థానికలతో మాట్లాడుతున్న తహశీల్దార్

ముంపు ప్రాంతాలను పరిశీలించిన తహశీల్దార్

పునరావాస కేంద్రాలకు తరలింపునకు ఆదేశం

ప్రజాశక్తి - తెనాలి

భారీ వర్షాల కారణంగా గ్రామాల్లో ఇళ్లలోకి నీరు చేరడం, చెరువులు నిండి ప్రమాదకర స్థితికి చేరుకున్న నేపథ్యంలో స్థానికుల ఫిర్యాదు మేరకు తహసిల్దార్ కెవి గోపాలకృష్ణ పరిశీలించారు. రూరల్ గ్రామం కొలకలూరులో వల్లూరి వారి చెరువు, వీరమ్మ చెరువు నిండి రోడ్లతోపాటు సమీపంలోని ఇళ్లలోకి నీరు చేరుతుందని గ్రామస్తులు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మికి ఫోన్‌లో సమాచారం ఇచ్చారు. వెంటనే స్పందించిన కలెక్టర్ తహసిల్దార్ కెవి గోపాలకృష్ణను అప్రమత్తం చేశారు. వెంటనే ఆయన గ్రామానికి వెళ్లి రెండు చెరువులను, అదేవిధంగా సమీపంలోని ఇళ్లలోకి నీరు చేరుతున్న విధానాన్ని పరిశీలించారు. శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాల్సిందిగా తహశీల్దార్‌ను గ్రామస్తులు కోరారు. చెరువుల సమస్య దీర్ఘకాలిక సమస్య కావడంతో త్వరలో గ్రామ సభ ద్వారా శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆయన వారికి చెప్పారు. తాత్కాలికంగా ఇళ్లలోకి నీరు చేరి ఇబ్బంది పడుతున్న రెండు కుటుంబాలను సమీపంలోని పాఠశాలకు తరలించి భోజన వసతిని కల్పించాల్సిందిగా విఆర్‌ఓను ఆయన ఆదేశించారు. బుర్రిపాలెం లో ఐదు కుటుంబాలను, కోపల్లె గ్రామంలో 15 కుటుంబాలను పునరావాస కేంద్రాలకు తరలించేందుకు చర్యలు తీసుకున్నట్టు చెప్పారు. ఆయన వెంట వీఆర్వోలు, వీఆర్‌ఏలు, ఎంపీటీసీ కాలి శెట్టి ఫణి కుమార్ పలువురు గ్రామస్తులు ఉన్నారు.

సార్డ్ స్వచ్ఛంద సేవా కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి-తెనాలిరూరల్



పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల అభ్యున్నతికి సార్డ్ సంస్థ నిరంతరం కృషి చేస్తుందని సంస్థ డైరెక్టర్ అందే శ్యామ్ అన్నారు. సార్డ్ (సోషల్ యాక్షన్ అండ్ రూరల్ డెవలపమెంట్) ఆధ్వర్యంలో స్థానిక హయ్యర్ పేటలో శనివారం నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా వృద్ధులు, అనాథలు, వితంతు మహిళలతో పాటు చిన్నారులకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. విద్యార్థిని, విద్యార్థులకు పాఠశాలకు అవసరమైన జామెంట్రీ బాక్సులు, పెన్నులు, పెన్సిల్లు, పుస్తకాలు అందజేశారు. అనంతరం సంస్థ డైరెక్టర్ శ్యామ్ మాట్లాడుతూ పేదలను ఆదుకోవడం, గ్రామాల్లో కావాల్సిన మౌళికవసతుల కల్పనకు ప్రభుత్వంపై వత్తిడి తేవడమే సార్డ్ ముఖ్యోద్దేశమని అన్నారు. కార్యక్రమంలో సార్డ్ జాతీయ అధ్యక్షుడు యంఎస్ డేవిడ్ రాజు పరసా సుజన్ రాజు, వి శేషు, జె రమేష్, మహర్షి, దైవసేవకులు కె ఇమ్మానియేలు పాల్గొన్నారు.

శివాలయంలో చోరీ

ప్రజాశక్తి - యడ్లపాడు

మండలంలోని ఛంగీజ్‌ఖాన్ పేట గ్రామ శివాలయంలో దొంగతనం జరిగింది. ఎస్ఐ వి బాలకృష్ణ తెలిపిన సమాచారం మేరకు శుక్రవారం రాత్రి ఒంటిగంట నుండి మూడు గంటల మధ్యలో దుండగులు తాళాలు పగలగొట్టి ఆలయం లోనికి ప్రవేశించి ఒకటిన్నర కేజీ వెండి, రెండు గ్రాముల అమ్మవారి మంగళసూత్రం అపహరించినట్లు తెలిపారు. నిందితుడు ఆలయంలోని సీసీ కెమెరాల కేబుల్ వైర్లు కట్ చేసి డివిఆర్ బాక్స్‌ను కూడా దొంగిలించాడని తెలిపారు. క్లూస్ టీం ఆలయం వద్దకు వచ్చి ఆధారాలు సేకరించే పనిలో ఉన్నారు అని తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అన్న క్యాంటీన్లో వాకర్స్ సేవా కార్యక్రమం

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి పాత బస్టాండ్ సెంటర్లో గల అన్న క్యాంటీన్లో శనివారం ఉదయం అల్పాహారానికి వచ్చిన 350 మంది పేదలు రూ.5చొప్పున చెల్లించాల్సిన రూ.1750 ది మంగళగిరి వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పుప్పాల కోటేశ్వరరావు నగదు వితరణ చేశారు. తన కుమార్తె, తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ జెడ్పిటిసి ఆకుల జయసత్య జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం కోటేశ్వరరావు అన్న క్యాంటీన్లో ఈ సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కోశాధికారి గోలి బాలమోహన్, కార్యవర్గ సభ్యులు తిరువీధుల మూర్తి , సీనియర్ సభ్యులు కొత్తపేట హుస్సేన్ పాల్గొన్నారు.

లోతట్టు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : కమిషనర్

ప్రజాశక్తి - మంగళగిరి

రానున్న రెండు మూడు రోజుల్లో జిల్లా వ్యాప్తంగా భారీవర్షాలు కురిసే అవకాశాలు ఉన్నందున ముందస్తు సమాచారం అందించేందుకు గాను నగర పాలక సంస్థ నుండి ప్రత్యేక కాల్ సెంటర్ నెంబర్లు (7093912653, 08645-295193) ఏర్పాటు చేసామని తద్వారా సత్వర పరిష్కార చర్యలు చేపడతామని మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ కమిషనర్ ఆలిం భాష శనివారం తెలిపారు. ముంపుకు గురయ్యే ప్రాంత ప్రజలు కాల్ సెంటర్‌కు ముందస్తు సమాచారం అందిస్తే తప్పనిసరిగా తగు పరిష్కార చర్యలు చేపడతామని పేర్కొన్నారు. ప్రజలు తమ తమ పరిసర ప్రాంతాల్లోను, డ్రెయిన్‌లలోను చెత్త చెదారం ,ప్లాస్టిక్ వేయరాదని కోరారు.

దావా సమను
మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జ్ వారి కోర్టులో
O.S.No: 90/2024

Between:-
పొట్టి కృష్ణమూర్తి ..... వాది
V/s
మువ్వల సుబ్రహ్మణ్యం ..... ప్రతివాది

To
మువ్వల సుబ్రహ్మణ్యం, S/o ఆంజనేయులు
R/o పర్చూరు.గ్రామం, పర్చూరు మండలం,
ప్రస్తుతం R/o డోర్ నెంబర్. 5-32-11,
ప్లాట్ నెంబర్. 201, శ్రీ కామాక్షి మార్వెల్,
బ్రాడిపేట్ 4/15 లైన్, గుంటూరు టౌన్, &డి.ఎం.సి

పై కోర్ట్ నందు వాది ప్లెంట్ పరిహారం నిమిత్తం, మీ పై దావా దాఖలు చేయగా, సదరు దావా నందు మీ హాజరు నిమిత్తం వాయిదా ది.10-09-2024.కావున మీరు పైకోర్ట్‌వారి యెదుట వాయిదా తేదీ.10-09-2024న ఉదయం గం. 10.30 ని.కు స్వయంగా కానీ వకీలు ద్వారా కానీ హాజరు అయి మీ ఆక్షేపణలు తెలుపు కొనవలెను. లేని యెడల మీ పరోక్షమున వ్యవహారం తీర్మానం చేయబడునని, ఇందుమూలంగా తెలియచేయుట మైనది.

// కోర్ట్ వారి ఉత్తర్వులు మేరకు //

వాయిదా తేదీ: 10-09-2024.
పర్చూరు
తేదీ :23-08-2024 ఇట్లు

పోతిని సురేంద్ర
దగ్గుబాటి రాఘవయ్య చౌదరి.
వాది తరపు అడ్వొకెట్స్, పర్చూరు.
Cell : 9440121848

దావా సమను
మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జ్ వారి కోర్టులో
O.S.No : 91/2024

Between:-
పొట్టి వెంకట సునీతా ...... వాది
V/s
మువ్వల సుబ్రహ్మణ్యం ...... ప్రతివాది

To,
మువ్వల సుబ్రహ్మణ్యం,S/o ఆంజనేయులు
R/o పర్చూరు గ్రామం. పర్చూరు మండలం.
ప్రస్తుతం R/o డోర్ నెంబర్. 5-32-11,
ప్లాట్ నెంబర్. 201, శ్రీ కామాక్షి మార్వెల్,
బ్రాడిపేట్ 4/15 లైన్. గుంటూరు టౌన్, & డి.ఎం.సి

పై కోర్ట్ నందు వాది ప్లైంట్ పరిహారం నిమిత్తం, మీ పై దావా దాఖలు చేయగా, సదరు దావా నందు మీ హాజరు నిమిత్తం వాయిదా ది.10-09-2024. కావున మీరు పై కోర్ట్ వారి యెదుట వాయిదా తేదీ.10-09-2024 న ఉదయం గం.10.30 ని.కు స్వయంగా కానీ వకీలు ద్వారా కానీ హాజరు అయి మీ ఆక్షేపణలు తెలుపు కొనవలెను. లేని యెడల మీ పరోక్షమున వ్యవహారం తీర్మానం చేయబడునని, ఇందు మూలంగా తెలియ చేయుట మైనది.

// కోర్ట్ వారి ఉత్తర్వులు మేరకు //

వాయిదా తేదీ: 10-09-2024.
పర్చూరు
తేదీ :23-08-2024 ఇట్లు

పోతిని సురేంద్ర
దగ్గుబాటి రాఘవయ్య చౌదరి.
వాది తరపు అడ్వొకెట్స్, పర్చూరు.
Cell : 9440121848

దావా సమను
మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జ్ వారి కోర్టులో
O.S.No: 89/2024

Between:-
పొట్టి సురేష్ బాబు ... వాది
V/s
మువ్వల సుబ్రహ్మణ్యం .... ప్రతివాది

To,
మువ్వల సుబ్రహ్మణ్యం, S/o. ఆంజనేయులు
R/o పర్చూరు గ్రామం, పర్చూరు మండలం.
ప్రస్తుతం R/o డోర్ నెంబర్. 5-32-11,
ప్లాట్ నెంబర్. 201, శ్రీ కామాక్షి మార్వెల్,
బ్రాడిపేట్ 4/15 లైన్, గుంటూరు టౌన్,
& డి.ఎం.సి

పై కోర్ట్ నందు వాది ప్లెంట్ పరిహారం నిమిత్తం, మీ పై దావా దాఖలు చేయగా, సదరు దావా నందు మీ హాజరు నిమిత్తం వాయిదా ది.11-09-2024. కావున మీరు పై కోర్ట్ వారి యెదుట వాయిదా తేదీ.11-09-2024న ఉదయం గం.10.30 ని. కు స్వయంగా కానీ వకీలు ద్వారా కానీ హాజరు అయి మీ ఆక్షేపణలు తెలుపు కొనవలెను. లేని యెడల మీ పరోక్షమున వ్యవహారం తీర్మానం చేయబడునని, ఇందుమూలంగా తెలియ చేయుట మైనది.

// కోర్ట్ వారి ఉత్తర్వులు మేరకు //

వాయిదా తేదీ: 11-09-2024.
పర్చూరు
తేదీ :23-08-2024 ఇట్లు

పోతిని సురేంద్ర
దగ్గుబాటి రాఘవయ్య చౌదరి.
వాది తరపు అడ్వొకెట్స్, పర్చూరు.
Cell : 9440121848

వేలం ప్రకటన
మహారాజశ్రీ తెనాలి ప్రిన్సిపల్ సివిల్‌జడ్జి (జూనియర్ డివిజన్) తెనాలి వారి కోర్టులో
E.P. No. 94/2020 in OS No. 503/2019

Between :
Mallola China Pakeer S/o Chalamaiah, Somasundara Palem (V) ... DHR
And
Yanumala Veeraiah S/o Sambaiah, Somasundara Palem (V) .... JDR

పై నెంబరు ఇ.పి.లో ఈ దిగువ షెడ్యూలు దాఖలా జెడిఆర్ యొక్క స్థిరాస్తిని పై కోర్టు వారిచే ది. 21-09-2024వ తేదీ ఉదయం 10-30 గం.ల లగాయతు వేలం వేయబడును. కావలసిన వారు వేలంపాటలో పాల్గొని పాడుకొనవచ్చును.

షెడ్యూలు

Guntur District, Duggirala Sub District, Perukalapudi Gram Panchayat Area, Perukalapudi Village, S.No. 161/7A an extent of Ac. 0.65 Cents out of Ac.2.75 cents Wet land bounded by :
East : Circar Land
South : Land of Vuyyuru Satish Babu
West : Land of Nalgonda Srinivasa Rao
North : Land of Danaboina Sarveswara Rao
with in the four boundaries an extent of Ac. 0-65 cents out of Ac. 2-75 cents with easementary rights.
DHR value : Rs. 7,63,049/-
Amina Value Rs. 7,95,044/-

Sale Date : 21-09-2024.
నోట్ : ఇ.సి. దాఖలా అన్యాక్రాంతములు లేవు
(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

యం.మాణిక్యరావు,
డిహెచ్ఆర్ తరపు అడ్వకేటు,
తెనాలి.
సెల్ : 91821 26560

డాక్యుమెంట్ పోయినది

17/1985 నెంబర్ గల డాక్యుమెంట్ పిడుగురాళ్ళ పట్టణంలోని గంగమ్మ గుడి సమీపంలో ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా క్రింద పడిపోయినది. ఎవరికైనా దొరికినచో సెల్ నెం. : 9247827535 కి కొనకండ్ల కిరణ్‌కుమార్ నెంబర్‌కు తెలియజేయగలరు.

మహారాజశ్రీ తెనాలి అడిషనల్ సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
Creditor I.P. 40/2023

Between :
Vuyyuru Anil Kumar and another
.... పిటీషనర్స్
ఎదిరి
Velpuri Narasimha Rao and another
.... రెస్పాండెంట్స్

To,
R1 : Velpuri Narasimha Rao, S/o Veera Brahmam, D.No. 6-19A, Chinagadela varru Village, Tsunduru Mandal.
R2 : Mekala Ashok Kumar, S/o Satyanarayana, D.No. 2-27, Chirravuru Village, Tadepalli Mandal.

పై నెంబరులో పిటీషనర్ మీ పై సదరు కోర్టులో క్రెడిటార్ ఇన్‌సాల్వెంట్ పిటీషను దాఖలు చేసియున్నందున మీ హాజరు నిమిత్తం ది. 17-9-2024 తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ తరపు న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టువారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటీషన్‌ను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)
వాయిదా : 17-9-2024

ఎం.శ్రీనాథ్‌రెడ్డి,
ఎ. విజయకుమారి,
పిటీషనర్ తరపు అడ్వకేట్స్, తెనాలి.
సెల్ నెం : 98854 61238

ఏరులైన దారులు..!

భారీ వానలతో జనజీవనం అస్తవ్యస్తం - స్తంభించిన రాకపోకలు


పెదమక్కెన ఎస్సీ కాలనీ లో చప్టా పై ప్రవహిస్తున్న వాగు

ప్రజాశక్తి సత్తెనపల్లి రూరల్

అల్పపీడన ప్రభావంతో భారీ వర్షాలకు పొలాలను నీట మునిగాయి. జనజీవనం స్తంభించింది. లోతట్టు ప్రాంతాలు జలమయ్యాయి. వాగులు వంకలు పొంగి పొర్లి ప్రవహిస్తున్నాయి. లో లెవల్ చట్టాలు నీటమునగటంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. సత్తెనపల్లి మండలం నందిగామలో లెవల్ చుట్టాలు నీటమునగటంతో సత్తెనపల్లి అమరావతి మార్గంలో వాహనాల రాకపోకలకు ఆటంకం ఏర్పడింది. పెదమక్కెన ఎస్సీ కాలనీ వద్ద ఉన్న వాగు పొంగిపొర్లడంతో పెదమక్కెన-గర్నెపూడి మార్గంలో రాకపోకలు నిలిచిపోయాయి.


ఆర్టీసీ బస్సులో గొడుగులతో ప్రయాణం

ప్రజాశక్తి - వినుకొండ

నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో ఎడతెరిపి లేని వానలతో వాగులు వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. వినుకొండలో పసుపులేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. ఏనుగుపాలెం రోడ్‌లోని నాగులేరు వాగు ఉధృతంగా ఉంది. శనివారం తెల్లవారుజాము నుండి వినుకొండలో జోరు వానతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఆర్టీసీ బస్టాండ్, ప్రభుత్వ జూనియర్ కళాశాల, పట్టణంలోని ప్రధాన రహదారులు వాగులను తలపిస్తున్నాయి. వర్షపు నీటికి డ్రెయినేజీ తోడవడంతో దుర్గంధం వెదజల్లుతోంది. లోతట్టు ప్రాంతాలైన ముట్లకుంట కాలనీ, అంబేద్కర్ నగర్, రైలుపేట, సీతయ్య నగర్, హనుమాన్ నగర్, డబ్బా స్తంభం సెంటర్, పెద్ద మసీదు సెంటర్, ఇసుక వాగు, శివాలయం బజార్ పేదల ప్రాంతాల్లో డ్రెయినేజీ కాల్వల మురుగునీరు రోడ్లపై ప్రవహించడంతోపాటు, కొన్ని ప్రాంతాల్లో వర్షం నీరు ఇళ్లల్లో చేరింది. జనం ఇంటి నుండి బయటకు వచ్చే పరిస్థితి లేదు.

బస్సుకు చిల్లులు.. గొడుగులతో ప్రయాణికులు..

వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకు వర్షం ఒక అంతరాయం అయితే బస్సులకు చిల్లులు పడి వర్షం నీటితో తడిసి ముద్దయ్యారు. ఆర్టీసీ బస్సుల్లో గొడుగులు వేసుకుని మరి ప్రయాణం చేయాల్సి వచ్చింది. ప్రయాణికులే కాదు చివరకు ఆర్టీసీ బస్సు డ్రైవర్ కూడా ఒక చేత్తో గొడుగు, మరో చేత్తో స్టీరింగ్ పట్టుకుని బస్సులు నడపాల్సిన పరిస్థితి వచ్చింది. వినకొండ నుండి మాచర్ల వెళ్లే వినుకొండ డిపోకు చెందిన బస్సులో ప్రయాణికులు వర్షానికి తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. బస్సు పై కప్పు బాడీకి చిల్లులు పడటం, జాయింట్ల వద్ద తుప్పు పట్టి అతుకులు పోవడంతో బస్సులోకి నీరు చేరింది. ప్రయాణికుల్లో కొందరు గొడుగులు వేసుకోగా మరికొందరు వస్త్రాలు కప్పేసుకున్నారు. వినుకొండ డిపోలో దాదాపు 15 బస్సులు పైగా వర్షం వస్తే ఇలా కారే బస్సులు ఉన్నాయని చెబుతున్నారు.

ప్రజాశక్తి - క్రోసూరు

మండలంలోని వాగులు వంకలు పొర్లి పలు గ్రామాల రాకపోకలకు అంతరాయం కలిగింది. ఊటుకూరు వద్ద కప్పల వాగు పొంగిపొర్లడం వల్ల అమరావతి నుంచి క్రోసూరు వచ్చే బస్సులు బయ్యవరం వరకు మాత్రమే వచ్చి వెనుదిరిగి వెళ్తున్నాయి. విప్పర్ల, వాగు పొర్లుతోంది.


క్రోసూరు మండలంలో వాగుల వద్ద పోలీసు గస్తీ

ఉయ్యందన వాగు పొంగిపొర్లుతుండడంతో ఉయ్యందన, తాళ్లూరు గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. అందుకూరు బ్రిడ్జిపై నుండి నీరు పొర్లుతుండడంతో పత్తి, ఇతర పైర్లున్న పొలాలు నీట మునిగాయి. తహశీల్దార్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వాగుల వద్ద పర్యవేక్షిస్తూ ప్రమాదకరంగా ఉన్న వాగుల వద్ద రాకపోకలను నిలిపివేశారు. ఎప్పటికప్పుడు అధికారులు గ్రామాల్లో తిరుగుతూ ముఖ్యమైన పనులు ఉంటేనే బయటికి రావాలని లేకపోతే ఇంట్లోంచి బయటికి రావద్దు అని హెచ్చరికలు చేస్తున్నారు. ఎస్సై షఫీ ఆధ్వర్యంలో వాగుల వద్ద పోలీసులు పర్యవేక్షిస్తున్నారు. క్రోసూరులోని నాలుగు రోడ్ల సెంటర్ చెరువును తలపిస్తోంది. ఆ రోడ్లన్నీ గుంటల మయంగా ఉండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. శనివారం రాత్రి కూడా వర్షం కురిస్తే చెంచు కాలనీ మునిగిపోయే ప్రమాదం ఉంది.



పూడిక తీత పనులు చేయిస్తున్న చైర్మన్, కమిషనర్

ప్రజాశక్తి - మాచర్ల

పట్టణంలో 11.1 సెంటీ మీటర్లు, వెల్దుర్తి మండలంలో 10.2 సెంటీ మీటర్ల వర్షపాతం నమోదైనది. తుఫాన్ కారణంగా కొంత సేపు జోరు వాన, మరి కొంత సేపు నానుడి వాన కురుస్తూనే ఉంది. దీంతో పట్టణంలో, వెల్దుర్తి మండలంలో ఒకేరోజు ఇంత పెద్ద మొత్తంలో వర్షపాతం నమోదైంది. అధికారుల అంచనా ప్రకారం వెల్దుర్తి మండలంలో వరుసగా 3 రోజుల పాటు 5 సెంటీ మీటర్ల వర్షపాతం నమోదైతే మాచర్ల శివారులోని చంద్రవంక పొంగి పట్టణంలోకి నీరు వచ్చి పెద్ద ఎత్తున ప్రజలు ఇబ్బంది పడే పరిస్థితులున్నాయి. చంద్రవంకలో పేరుకుపోయిన గుర్రపు డెక్కా, పిచ్చి చెట్లు ఉన్న నేపథ్యంలో పారుదలకు కూడా ఆటంకం ఏర్పడే ప్రమాదం ఉంది. చంద్రవంక నది ప్రవాహం బ్రిడ్జిపైకి రావటంతో ప్రజలు రాకపోకలు ఆపేసి పట్టణ సిఐ ప్రభాకరరావు సిబ్బందిని ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తున్నారు. గతానుభవాల దృష్ట్యా అధికార యంత్రాంగం శివారు కాలనీలల్లోని ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. మరోవైపు పట్టణంలోని లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. వర్షం కొద్దిసేపు ఆగితే ఆయా బజార్లలోని మురుగు నీరు ఖాళీ ఆవుతున్నాయి. తిరిగి వర్షం కురుస్తుండటంతో మళ్లీ మురుగునీరు రహదార్లపై పారుతుండడంతో చైర్మన్ పోలూరి నరసింహారావు, కమిషనర్ నాగేశ్వరరావు పరిశీలించారు. పలుచోట్ల కల్వర్టుల వద్ద నీరు పారుదలకు ఆటంకం కలగకుండా సిల్ట్ తొలగింపు పనులు చేపట్టారు.

ప్రజాశక్తి-ముప్పాళ్ల

భారీ వర్షం ధాటికి జనజీవనం స్తంభించింది. వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. గ్రామాల్లో డ్రెయినేజీలు పొంగి ప్రవహిస్తున్నాయి. వర్షంతో పాటు ఈదురుగాలులు తోలడంతో పూత దశకు వచ్చిన పత్తిపైరు దెబ్బతినే అవకాశం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. వర్షం తెరిపించకపోవడంతో పశువుల పాకలు బురదమయంగా మారాయి. పశువులకు గ్రాసం లేక పాడిరైతులు అందోళన చెందుతున్నారు. అంతేకాకుండా మండలంలో పశువులు,


ముప్పాళ్ల మండలంలో గోళ్లపాడులో పరిశీలిస్తున్న కలెక్టర్

జీవాల్లో గాలికుంటు వ్యాధి కేసులు ఉండడంతో ఆ వ్యాధి ఈ వర్షాలకు తీవ్రమయ్యే అవకాశం ఉందని పశుపోషకులు అందోళన వ్యక్తం చేస్తున్నారు.

ముప్పాళ్ల మండలం గోళ్లపాడు ఎస్టీ కాలనీలలోకి నీరు చేరడంతో కలెక్టర్ పి.అరుణ్‌బాబు పరిశీలించారు. నీటిని బయటకు వెళ్లబెట్టేందుకు చేస్తున్న సహాయ చర్యలను పరిశీలించి కాలనీ వాసులకు పునరావసం ఏర్పాటుకు అధికారులను ఆదేశించారు. కాలనీవాసులకు సర్పంచ్ గోపు అప్పమ్మ, పంచాయతీ కార్యదర్శి శ్యామ్ భార్గవ్ స్థానిక రైతు సేవా కేంద్రంలో పునరావాస కేంద్రం ఏర్పాటు చేసి వారికి భోజన వసతులు కల్పించారు.


రెంటచింతల మండలంలో గోలివాగు ఉధృతి

ప్రజాశక్తి - రెంటచింతల

మండలంలోని వివిధ వాగులు పొంగిపొర్లుతున్నాయి. మాచర్ల- గుంటూరు ప్రధాన రహదారిపై రెంటచింతల వద్ద గోలి వాగు పొంగిపొర్లడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ఈ వాగుపై నిర్మిస్తున్న హై లెవెల్ బ్రిడ్జి పనులు చివరి దశకు చేరాయి. పసర్లపాడులోని పిల్లి వాగు, గోలి గ్రామంలోని గోలి వాగు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. శనివారం సాయంత్రం నాలుగు గంటల నుండి 80 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.



ప్రజాశక్తి - అమరావతి

మండల కేంద్రమైన అమరావతి నుండి సత్తెనపల్లి, విజయవాడ మార్గాల్లోని చట్టాలపై నీరు రావడంతో వాహన రాకపోకలు నిలిచాయి. లోతట్టు ప్రాంతాలతోపాటు నీటమునిగిన పొలాలను ఎంపిడిఒ పి.ఉమాదేవి పరిశీలించారు. రెవెన్యూ అధికారులు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టారు.

ప్రజాశక్తి - పెదకూరపాడు

మండలంలోని వాగులు వంకలు పొంగిపొర్లుతూ ప్రజల రాకపోకలు స్తంభించాయి. పెదకూరపాడు, తాళ్లూరు, పరస, బలుసుపాడు, ఖమ్మంపాడు వాగులు రోడ్డుపైన ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. పైర్లు దెబ్బ తినే అవకాశం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. వాగు పరివాహక ప్రాంతం పొలాలు నీట మునిగాయి. లగడపాడు శివారులో విద్యుత్ స్తంభాలు ఒరిగాయి.


వెల్దుర్తి మండలంలో బ్రిడ్జిపైనుండి పట్లవీడు వాగు ప్రవాహం

ప్రజాశక్తి - విజయపురిసౌత్

వెల్దుర్తి మండలంలోని పట్లవీడు వాగు నీరు బ్రిడ్జి పై నుండి ఉధృతంగా ప్రవహించింది. మాచర్ల నుండి పట్లవీడు, యర్రబాలెం, ముటుకూరు వరకు ప్రతి రోజు తిరిగే ఆర్టీసీ బస్సు మధ్యాహ్నం నుండి నిలిచాయి. దీంతో పట్లవీడు, యర్రబాలెం, ముటుకూరు గ్రామాల మధ్య రాకపోకలు వీల్లేక ప్రజలు వివిధ పనుల నిమిత్తం మాచర్ల వెళ్లేందుకు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు.


నందిగాములోని వాగును పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న కారణంగా పొంగుతున్న వాగులు దాటే విషయంలో ప్రజలు, వాహనదారులు అప్రమత్తంగా వ్యవహరించాలని పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు విజ్ఞప్తి చేశారు. సత్తెనపల్లి మండలం నందిగామలో ఉధృతంగా ప్రవహిస్తున్న వాగును పరిశీంచారు. వర్షం తెరిపినిచ్చి వాగుల ఉధృతి తగ్గేవరకూ నందిగామ, పెదమక్కెన, గుడిపూడి గ్రామాల మీదుగా పెదకూరపాడు వెళ్లే రహదారిపై వాహనాల రాకపోకలను నియంత్రించాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులు పారే నీటికి సమీపంగా వెళ్లకుండా జాగ్రత్తగా ఉండాలని తల్లిదండ్రులకు సూచించారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

తుపాను నేపథ్యంలో పల్నాడు జిల్లాను ప్రభుత్వం రెడ్‌జోన్‌గా ప్రకటించిందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తెలిపారు. రెండ్రోజులగా వర్షాలు కూడా ఇదే పరిస్థితిని నిర్ధారిస్తోందని అన్నారు. ప్రజలు ఎంతో అప్రమత్తంగా ఉండాలన్నారు. పాత ఇళ్ళలో ఉన్న వారు వెంటనే భద్రంగా ఉండే ప్రాంతాలకు వెళ్లాలని కోరారు. వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయన్నారు. కరెంట్ స్తంభాల వెంట, చెట్ల కింద నిలబడవద్దన్నారు. ప్రాణాపాయాలు జరగకుండా అధికారులు స్పందించేలా వారికి ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు.

ప్రజాశక్తి పెదకూరపాడు

నియోజకవర్గంలోని లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. నాయకులు, అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి ప్రజల అవసరం మేరకు సహాయ సహకారాలు అందించాలన్నారు. రెవెన్యూ, విద్యుత్తు, గ్రామీణ నీటి సరఫరా, మునిసిపల్, రహదారులు - భవనాలు తదితర శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజల విజ్ఞప్తి మేరకు తక్షణం స్పందించి, సహాయక చర్యలు చేపట్టాలన్నారు. ముంపు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసి తగిన చర్యలు చేపట్టాలని, అవసరమైతే పునరావాసం ఏర్పాట్లు చేయాలని టిడిపి శ్రేణులు, అధికారులకు ఎమ్మెల్యే సూచించారు.

తెనాలిని ముంచెత్తిన భారీ వర్షం

రోడ్లు, పంట పొలాలు జలమయం

తహశీల్దార్, కమిషనర్ కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

ప్రజాశక్తి-తెనాలి

బంగాళాఖాతంలో వాయుగుండం కారణంగా శుక్రవారం ప్రారంభమైన వర్షం అతి భారీ వర్షంగా మారింది. శనివారం తెల్లవారుజాము నుంచి కురుస్తున్న అతిభారీ వర్షానికి పట్టణంతో పాటు, రూరల్ గ్రామాల్లో రోడ్లు, వీధులు జలమయమయ్యాయి. స్థానిక బోస్‌రోడ్డులోని పొట్టి శ్రీరాములు విగ్రహం నుంచి స్వరాజ్ టాకీస్ కూడలి వరకు రోడ్డుపై నాలుగడుగుల మేర నీరు చేరింది. అలాగే చినరావూరు రైల్వే గేటు, కొత్తపేటలోని తహశీల్దార్ కార్యాలయం ముందు రోడ్డు, బుర్రిపాలెం రోడ్డు, నెహ్రూరోడ్ పూర్తిగా జలమయమయ్యాయి. రోడ్లపై భారీగా నీరు చేరటంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కార్ల డోర్ విండోదాటి నీరు రావటంతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రూరల్ పరిధిలో రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్న సంగతి తెలిసిందే. దీనికి తోడు భారీ వర్షానికి రోడ్లపై నీరు చేరటంతో వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా నందివెలుగు-గుంటూరు మార్గంలో కొలకలూరు జూబిలీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నుంచి సినిమాహాల్ సెంటర్ వరకూ రోడ్డు వాగును తలపించింది. వర్షను నీటికి తోడు మురుగు నీరు జతకావటంతో తీవ్ర దుర్గంధం వెదజల్లింది. రోడ్లలో గోతులు కనిపించక ద్విచక్రవాహన చోదకులు ప్రమాదాలకు గురయ్యారు. ఇదిలా ఉంటే పంట పొలాల్లో కేడా భారీగా వర్షపు నీరు చేరింది. ఐతానగర్, నేలపాడు ప్రాంతాల్లో వరి పొలాలు ముంపుకు గురయ్యాయి. ఖరీఫ్ ప్రారంభంలోనే కురిసిన భారీ వర్షాలకు ఎద పెట్టిన వరి ముంపుకు గురై నష్టపోయిన నేపథ్యంలో, ప్రస్తుత భారీ వర్షాల ప్రభావం ఎలా ఉంటుందోనని రైతులు ఆందోళనలో ఉన్నారు. ఇదిలా ఉంటే ఐతానగర్ శివారు హయ్యర్ పేటలో కొన్ని చోట్ల ఇళ్ళలోకి వర్షపు నీరు చేరింది.



నేలపాడురోడ్డులో ముంపుకు గురైన పొలాలు

కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు

భారీ వర్షాలపై స్పందించిన ప్రభుత్వం జిల్లా కలెక్టర్లను అప్రమత్తం చేయటంతో వారు తహశీల్దార్‌లను అప్రమత్తం చేశారు. శుక్రవారం అర్ధరాత్రి నుంచి శనివారం వరకూ కురుస్తున్న భారీ వర్షానికి తెనాలి డివిజన్‌లో 769 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోపదుకాగా తెనాలిలో 90.4 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. వర్షం తీవ్రత అంతకంతకూ పెరుగుతున్న నేపథ్యంలో తహశీల్దార్ కెవి గోపాలకృష్ణ కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. సీనియర్ అసిస్టెంట్లు ఎస్.జగన్‌మోహన్‌రావు, ఎం.చంద్రశేఖరరావును 24 గంటలు కమాండ్ కంట్రోల్ రూమ్‌లో అందుబాటులో ఉండాలని, అలాగే గ్రామ రెవిన్యూ అధికారులు ఖచ్చితంగా వారి స్థానాల్లో అందుబాటులో ఉండాలని తహశీల్దార్ ఆదేశించారు. చెట్టు పడిపోవటం, ఇళ్ళు, గోడలు కూలిపోవటం, ఎక్కడైనా ప్రజలు నిరాశ్రయులు కావటం వంటి విపత్తులు సంభవిస్తే తక్షణమే 9705385858, 7416818964 నెంబర్లకు సామాచారం ఇవ్వాలన్నారు. పురపాలక సంఘ కార్యాలయంలో కాల్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. టోల్‌ఫ్రీ నెంబరు 1800 425646‌8తో పాటు ముగ్గురు జూనియర్ అసిస్టెంట్లను అందుబాటులో ఉంచారు. వర్షాల కారణంగా ప్రజలు ఎలాంటి ఇబ్బంది ఎదుర్కొన్నా ఎస్.ఏడుకొండలు 9989222518, బివి నాగరాజు 8008727555, షేక్ గౌస్ కరీం 9441773692 నెంబర్లకు సమాచారం ఇవ్వాల్సిందిగా కమిషనర్ బి.శేషన్న కోరారు.



ఐతానగర్ హయ్యర్‌పేటలో ఇళ్ళలోకి చేరిన వర్షపునీరు



వాగును తలపిస్తున్న నందివెలుగు-గుంటూరు రోడ్డు

నీటమునిగిన పొలాలు

రహదారులు జలమయం - అప్రమత్తమైన అధికారులు

ప్రజాశక్తి - దుగ్గిరాల : అల్పపీడన ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు పంటచేలు లోతట్టు ప్రాంతాలు జలమయ మయ్యాయి.శుక్రవారం ఉదయం నుండి శనివారం సాయంత్రం వరకు మండల కేంద్రం దుగ్గిరాలలో 220 మిల్లీమీటర్ల వర్షం కురిసినట్లు నమోదైనది ఏక ధాటిగా కురుస్తున్న వర్షానికి జన జీవనం స్తంభించి పోయి నది, వరి పైరు లేత దశలో ఉన్నది. చేలలో వర్షపు నీరు బయటకు వెళ్లకుండా ఉంటే పైరు పై తీవ్ర ప్రభావం చూపించే అవకాశాలున్నాయి. చేలలో నీరు బయటకు పంపేందుకు డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉన్నది. 2000 ఎకరాల్లో వివిధ రకాల వాణిజ్య పంటలు అరటి, పసుపు, చేమ ,ఆకుకూరలు కూరగా యల తోటలు నిమ్మ సపోటా తోటలు ఉన్నాయి. రెండు మూడు రోజుల కన్నా ఎక్కువగా నీరు నిల్వ ఉన్నట్లయితే దుంప కల్లిపోయే ప్రమాదం ఉన్నది. డెల్టా ప్రధాన కాలువ బకింగ్ హామ్ కెనాల్‌కు శుక్రవారం 6700 క్యూసెక్కులు విడుదలవుతుండగా శనివారం ఉదయానికి 3000 క్యూసెక్కులకు మధ్యాహ్నం ఒంటిగంటకు పూర్తిస్థాయిలో నిలుపుదల చేశారు. దుగ్గిరాల వద్ద తుంగభద్ర కాలుకు తప్ప మిగతా అన్ని కాలువలలో నీటి సరఫరాను పూర్తిగా నిలిపివేశారు. దీనితో చేలలో నీరు పంటకాలలోకి రావడం సులువు అవుతుంది.





ఆందోళనలో రైతులు

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

గత మూడు రోజులుగా ఎడతెరిపిలేని అకాల వర్షాల కారణంగా తాడేపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో పంట పొలాలన్నీ నీట మునిగాయి. శుక్రవారం రాత్రి నుండి ఎడతెరిపి లేకుండా అత్యధికంగా వర్షం పడుతుండడంతో ప్రధాన పంటలైన అరటి, పసుపు, కంద, చేమ పంటల పొలాల లోకి వర్షపు నీరు భారీగా చేరింది. పొలాలలో చేరిన వర్షపు నీరు బయటకు పోయే దారి లేక ఎక్కడికక్కడే వర్షపు నీరు నిలబడి, పంటలు నీట మునిగి,పంటలు దెబ్బ తినే పరిస్థితి ఏర్పడింది. దీంతో కౌలు రైతులు వేలకు వేలు అప్పులు తెచ్చి, పంటలకు పెట్టుబడులు పెట్టి, పంట చేతికి వస్తుందన్న తరుణంలో అధికంగా అకాల వర్షాలు కురుస్తుండడంతో ఆందోళన చెందుతున్నారు. అల్పపీడన ద్రోణి మరో మూడు రోజులు ప్రభావం ఉంటుందని వాతావరణ శాఖ తెలపడంతో తమ పరిస్థితి ఏంటోనని పలువురు కౌలు రైతులు వాపోతున్నారు. కుంచనపల్లి గ్రామంలో కౌలు రైతులు సుమారు 300 మందికి పైగా ఆకుకూరల సాగు చేస్తూ జీవనం సాగిస్తుంటారు. ఆకుకూరల సాగు కు ఒక్కో ఎకరానికి రూ. 1,20,000 నుండి 1,50,000 వరకు కౌలు రైతులు భూ యజమానికి కౌలు చెల్లిస్తున్నారు. ఇలా అనుకోకుండా అధిక వర్షాలు కురిసినప్పుడు ఆకుకూరల మడులన్నీ నీట మునిగి, కౌలు రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుంది. ఒకసారి కురిసిన అకాల వర్షాలకు ఆకుకూరలు దెబ్బతిన్న తర్వాత మరో 40 రోజుల వరకు ఆకుకూరలు వచ్చే పరిస్థితి లేదు. దీంతో ఆకు కూరల రైతులు తీవ్ర ఇబ్బందులు పడే పరిస్థితి ఏర్పడింది.



అరటి తోటలో నిలిచిన వర్షపు నీరు

సమస్యను వెంటనే పరిష్కరించాలి

దొంతి రెడ్డి వెంకటరెడ్డి, సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి

ఎంటిఎంసి పరిధిలోని తాడేపల్లి రూరల్ గ్రామాలలో పంట పొలాల మురుగు నీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి దొంతి రెడ్డి వెంకటరెడ్డి అన్నారు. గత మూడు రోజులుగా ఎడతెరిపిలేని అధిక వర్షాలకు మండలం లోని అన్ని గ్రామాలలో పంటలు దెబ్బ తినే పరిస్థితి ఏర్పడిందన్నారు. వర్షపు నీరు పొలాలలో నిలబడడానికి ప్రధాన కారణం మురుగు నీటి కాలువలు పుడుకు పోవడమేనని అన్నారు. అధిక వర్షాలు కురిసిన ప్రతిసారి రైతులకు కౌలు రైతులు పంటల దెబ్బతిని తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన అన్నారు. 2020 వ సంవత్సరం లో కురిసిన అధిక వర్షాలకు సుమారు 600 ఎకరాలలో వివిధ రకాల పంటలు దెబ్బతిని, రైతులు తీవ్రంగా నష్టపోయారని, అప్పటినుండి సిపిఎం పార్టీ మురుగునీటి కాలువలను సర్వే చేయించి, పూడిక తీయించాలని అధికారులను కోరినప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదని ఆయన మండిపడ్డారు. అధిక వర్షాలు కురిసిన ప్రతిసారి రైతులు,కౌలు రైతులు పంట నష్ట పోతున్నారని ఆయన అన్నారు. తక్షణమే పంట పొలాలలో నిలిచిన వర్షపు నీరు బయటికి పోయే విధంగా రివిట్మెంట్ వాల్ నిర్మాణం చేపట్టి, రైతులకు పంట నష్టం కలగకుండా, వ్యవసాయ అధికారులు చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

పత్తి పైరుకు నష్టం

ప్రజాశక్తి - పెదనందిపాడు: మండలంలో సుమారుగా 2000 ఎకరాల్లో పత్తి పంటను రైతులు సాగు చేసారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో పల్లపు పొలాలు జలమయం అయ్యాయి. వర్షాలు ఇలానే కొనసాగితే పంటలు దెబ్బతినే పరిస్థితి నెలకొంటుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గుంటూరు, పర్చూరు రహదారిలో చిలకలూరిపేట అడ్డరోడ్డువద్ద లోలెవల్ చప్టా, ఎబిపాలెం రహదారిపై భారీగా వర్షపు నీరు చేరడంతో రాకపోకలకు ఆంతరాయం ఏర్పడింది. వాహన దారులు, ప్రయాణీకులు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు, అధికారులు తెలిపారు. మండలంలోని లోతట్టు ప్రాంత ప్రజలు సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలని రెవెన్యూ అధికారులు తెలిపారు. అత్యవసరమైతేనే బయటకు రవాలన్నారు.



పమిడివారిపాలెం లో వర్షంలో నానుతున్న పత్తి పొలం

లంక గ్రామాల్లో అంధకారం

పెరుగుతున్న నీటిమట్టం - కన్నెత్తి చూడని అధికార యంత్రాంగం

ప్రజాశక్తి - తుళ్లూరు

ఎడతెగని వర్షాలతో లంక గ్రామాల్లో భయాందోళనలు నెలకొన్నాయి. కృష్ణా నదికి నీటిమట్టం క్రమేపీ పెరుగుతుండడంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని రాయపూడి లంక వాసులు ఆందోళన చెందుతున్నారు. రాయపూడి లంకలో శుక్రవారం రాత్రి నుంచి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీంతో దోమలు, పాముల భయం వెంటాడుతోందని, రాత్రి వేళల్లో కంటి మీద కునుకు ఉండడం లేదని వాపోతున్నారు. నెలాఖరు కావడంతో ఇంట్లో సరుకులు అయిపోయాయని, ఊళ్ళోకి వెళ్లాడానికి కూడా వీలు లేకుండా పోయిందని వాపోతున్నారు. వర్షం కారణంగా మినుము, అరటి తదితర పంటలు నీట మునిగాయని చెబుతున్నారు. పల్లపు ప్రాంతాల్లోని ఇళ్ల పరిసరాలలోకి నీరు పెద్ద ఎత్తున చేరడంతో కొంతమంది మెరక ప్రాంతాలలోని బంధువుల ఇళ్లకు పడవల ద్వారా చేరుకుంటున్నారు. ప్రభుత్వ అధికారులు ఇప్పటి వరకు తమ బాగోగులు గురించి పట్టించుకోలేదని, ఎలాంటి హెచ్చరికలు చేయలేదని లంక వాసులు చెబుతున్నారు. రాయపూడి లంకతో పాటు తాళ్లాయపాలెం, లింగాయపాలెం, ఉద్దండరాయునిపాలెం లంకల్లో కొన్ని కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. వరదల కారణంగా ప్రమాద పరిస్థితులు నెల కొన్న సమయంలో లంకవాసులను అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలిస్తుంటారు. ప్రమాదం ముంచుకొచ్చే వరకు ఆగకుండా తగు ముందు జాగ్రత్తలు తీసుకొని మనోధైర్యం కలిగించాలని లంకవాసులు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.



పడవలలో సురక్షిత ప్రాంతాలకు వెళుతున్న రాయపూడి లంకవాసులు



టిడ్కో కాలనీలోని చేరిన వర్షపు నీరు

మంగళగిరి టిడ్కో కాలనీలోకి వర్షపు నీరు

ప్రజాశక్తి-మంగళగిరి : ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలకు టిడ్కో కాలనీలోకి నీళ్లు వచ్చాయి. డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో చిన్నపాటి వర్షానికి కూడా కాలువలు నిండిపోయి బ్లాకులు వద్దకు మురుగునీరు రావటంతో పలు ఇబ్బందులు పడుతున్నామంటూ కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విష పురుగులు కూడా తిరుగుతూ కనిపించడంతో ఆందోళన చేందుతున్నామని, అధికారులు వెంటనే నీరు త్వరగా బయటికి వెళ్లేలా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు గౌతమ బుద్ధ రోడ్డు ఎన్నారై హాస్పటల్ వద్ద కొండవీటివాగు ఉప్పొంగడంతో వరద నీరు భారీగా చేరు కుంది. దీంతో వాహనదారులు పాదచారులు ఎన్నారై హాస్పటల్‌కి వెళ్లే పేషెంట్లు ఇబ్బందులకు గురవు తున్నారు. నీటి ప్రవాహానికి కార్లు బైకులు కొట్టుకుపోవడంతో క్రేన్‌ల సాయంతో బయటకు తీశారు. పోలీసులు సహాయ చర్యలు చేపట్టారు. మంగళగిరి నుండి గుంటూరు వెళ్ళే వాహ నాలను నిలిపి వేశారు. కమిషనర్ అలిం భాష సహాయ చర్యలు చేపట్టారు.

సుందరయ్య నగర్‌లో ఇళ్లల్లోకి చేరిన నీరు

ప్రజాశక్తి-గుంటూరు : స్థానిక 41వ డివిజన్ పరిధిలోని పుచ్చపల్లి సుంద ర య్య నగర్‌లో భారీ వర్షాల వల్ల ఇళ్లలోకి మోకాల్లోతు నీరు చేరిందని, అధికారులు స్పందించి ప్రజలను ఆదుకోవాలని సిపిఎం నాయకులు ఆది నికల్సన్ కోరారు. కాలనీలో సైడ్ డ్రైన్లు నిర్మించకపోవటంతో నీరంతా ఇళ్లలోనే ఉందన్నారు. ఈ విషయాన్ని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లామని, ఇప్పటికైనా స్పందించాలని కోరారు.



ఇంట్లోకి వచ్చిన నీటిలోనే ఉన్న వృద్ధురాలు

24 గంటలూ పనిచేసేలా కంట్రోల్ రూమ్



ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

భారీ వర్షాల నేపథ్యంలో పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని పల్నాడు జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు ఆదేశించారు. రెస్క్యూ కోసం కావాల్సిన పరికరాలను సిద్ధంగా ఉంచాలన్నారు. ఎస్పీ కార్యాలయంలో ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని, తక్షణ సహాయ చర్యలు కోసం 9440796184 నంబర్‌కు సంప్రదించాలని సూచించారు. వర్షాల ఉధృతి తగ్గే వరకు కంట్రోల్ రూమ్ 24 గంటలూ పనిచేస్తుందన్నారు. ఇదిలాఉండగా ఎస్పీ ఆదేశాలతో వాగుల వద్ద, వరద ఉధృతి ఉన్న ప్రాంతాల్లో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆయా ప్రాంతాల్లో శనివారం ఎస్పీ పర్యటిస్తూ బందోబస్తును పరిశీలించారు.

సహాయం కోసం సంప్రదించండి : ఎంపీ

భారీ వర్షాలు నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు సూచించారు. ముంపునకు గురయ్యే లోతట్టు ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని కోరారు. చెరువులు, నదులు ఎక్కువగా పారే చోట ప్రజలు ప్రయాణం చేయవద్దని, విద్యుత్, నీటి పారుదల, రెవెన్యూ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. నాయకులు, కార్యకర్తలు ఈ విపత్కర పరిస్థితిలో ప్రజలకు అండగా ఉంటారన్నారు. సహాయక చర్యలు కోసం నరసరావుపేట :9849121352, 7660992306, 8328306442, గుంటూరు : 9346643099, 8333835555 నంబర్లకు సంప్రదించాలని సూచించారు.



ప్రమాదాల నివారణపై దృష్టి : ఎమ్మెల్యే

ఎడతెరపి వర్షాలు నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకోవాలని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. పట్టణ శివారులో శనివారం పర్యటించిన ఆయన విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని, ప్రమాదాల నివారణపై దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. రైతులు కూడా అప్రమత్తంగా ఉండాలని, ప్రజలు తప్పని పరిస్థితుల్లోనే బయటకు రావాలని సూచించారు. విద్యుత్ తీగలు తెగిపడినా, కిందకు జారినా విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించాలని చెప్పారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించాలన్నారు. అలసత్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు.



నీటిలో చిక్కుకున్న వారిని కాపాడిన అగ్నిమాపక సిబ్బంది

ప్రజాశక్తి సత్తెనపల్లి రూరల్

మేడికొండూరు మండలం పాలాడుగులోని జగన్నన కాలనీ నీట మునిగింది. నీటిలో చిక్కుకున్న కాలనీ వాసులను సత్తెనపల్లి అగ్నిమాపక సిబ్బంది కాపాడారు. రెస్క్యూ ఆపరేషన్‌లో అగ్నిమాపక ఇన్‌స్పెక్టర్ ఎంవి సుబ్బారావు, లీడింగ్ ఫైర్ మెన్ హుస్సేన్, విజయభాస్కర్‌రెడ్డి, గోవిందు, సుభానీ పాల్గొన్నారు.

పరీక్షలు వాయిదా వేయాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

భారీ నేపథ్యంలో విద్యార్థులు ప్రమాదాలు బారిన పడకుండా ఉండేందుకు ముందస్తుగా సెలవు ప్రకటించి, ప్రస్తుతం జరుగుతున్న జిఎన్ఎమ్, ఐటిఐ పరీక్షలను వాయిదా వేస్తున్నట్లు విద్యా శాఖ ఉన్నతాధికారులు ప్రభుత్వం ప్రకటించాలని ఎస్ఎఫ్ఐ పల్నాడు జిల్లా కార్యదర్శి కె.సాయికుమార్ శనివారం ఒక ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు. శిథిలావస్థకు చేరిన సంక్షేమ హాస్టల్ భవనాల్లోని విద్యార్థులను తక్షణమే ఖాళీ చేయించి పునరావాసం కల్పించాలని కోరారు.



భారీ వర్షాలతో ఎత్తిపోతలకు జలకళ..

ప్రజాశక్తి - విజయపురిసౌత్

మాచర్ల మండలంలోని పర్యాటక ప్రాంతమైన ఎత్తిపోతలకు వరద ప్రవాహం భారీగా పెరిగింది. భారీగా వర్షాలు పడుతుండటంతో వాగులు, అటవీ మార్గాల ద్వారా వరద నీరు ఎత్తిపోతలకు చేరుకుంటోంది. ఎత్తిపోతల 70 అడుగుల ఎత్తు నుంచి నీరు కిందకు ప్రవహిస్తూ పర్యాటకులను ఆకర్షిస్తోంది. ఎత్తిపోతల జలకళను సంతరించుకోవడంతో జలపాత అందాలు చూసేందుకు సందర్శకులు ఎత్తిపోతల చేరుకుంటున్నారు.



సబ్ జైలులో న్యాయమూర్తుల పరిశీలన

ప్రజాశక్తి - సత్తెనపల్లి టౌన్

సత్తెనపల్లి సబ్‌జైలును న్యాయమూర్తులు శనివారం సందర్శించారు సత్తెనపల్లి సివిల్ జడ్జి, మండల న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ సిహెచ్.వెంకట నాగ శ్రీనివాసరావు తనిఖీ చేశారు. రిమాండ్ ఖైదీలకు అందుతున్న వసతులను గురించి అడిగి తెలుసుకున్నారు. క్షణికావేశంలో చేసిన తప్పులను తెలుసుకొని సత్ ప్రవర్తనతో మెలగాలని సూచించారు. వారికి చట్టపరంగా ఉన్న హక్కుల గురించి వివరించారు. అనంతరం ఆహార పదార్థాలను, సరుకుల నాణ్యతను పరిశీలించారు. పరిశీలనలో సత్తెనపల్లి ప్రధాన సివిల్ జడ్జి తౌషిద్ హుస్సేన్, సత్తెనపల్లి మొదటి అదనపు సివిల్ జడ్జిపి.ప్రియదర్శిని పాల్గొన్నారు.

దాచేపల్లి సిఐగా గుత్తి వెంకట్రావు



ప్రజాశక్తి - దాచేపల్లి

దాచేపల్లి సిఐగా గుత్తి వెంకట్రావు శనివారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబ్బంది సహకారంతో దాచేపల్లి సర్కిల్ ప్రజలు శాంతి భద్రతలతో పరిరక్షణకు కృషి చేస్తానని చెప్పారు. వర్షాల కారణంగా ప్రజల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. జల ప్రవాహంలో రోడ్డు దాటేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ఎజెండాలోని 26 అంశాల్లో 20 ఆమోదం

ప్రజాశక్తి - వినుకొండ



మాట్లాడుతున్న చైర్మన్ దస్తగిరి

భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ దస్తగిరి కోరారు. మున్సిపల్ కౌన్సిల్ హాల్ లో శనివారం చైర్మన్ అధ్యక్షతన అత్యవసర సమావేశం నిర్వహించారు. 26 అంశాలతో కూడిన ఎజెండాలో ఆరు అంశాలను వాయిదా వేసి మిగిలిన అంశాలను ఆమోదించారు. వర్షం కారణంగా కౌన్సిలర్లు రాకపోవడంతో కోరం కావటానికి గంట ఆలస్యంగా నడిచింది. వర్షాలను దృష్టిలో పెట్టుకొని పట్టణంలో పారిశుధ్యం చర్యలు చేపట్టాలని అధికారులను చైర్మన్ ఆదేశించారు. కాల్వల్లో పూడికలు తీత, దోమల ప్రబలకుండ వీధుల్లో ఫాగింగ్ సక్రమంగా చేయాలని సూచించారు. పారిశుధ్య పనులు పటిష్టంగా చేపడతామని మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్ చెప్పారు. మున్సిపాల్టీలో ఇప్పటికే రూ.4 కోట్లు అవుట్ స్టాండింగ్ ఉందని, పనులు చేపట్టగా కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించాల్సి ఉందని చెప్పారు.కాల్వలపై అక్రమ నిర్మాణాలు పూడికతీతకు ఆటంకంగా మారిందన్నారు. కౌన్సిలర్ బాషా మాట్లాడుతూ కోతులు, కుక్కల బెడద అధికంగా ఉందని నివారణ చర్యలు తీసుకోవాలని కోరారు.

అవమానాలను దిగమింగుతున్నా : చైర్మన్

అత్యవసర సమావేశానికి ముందు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ దస్తగిరి ఆవేదన వ్యక్తం చేశారు. ఎజెండా అంశాలపై తనతో ముందుగా మున్సిపల్ అధికారులు చర్చించడం లేదన్నారు. అప్పటికప్పుడు ఎజెండా పంపిస్తున్నారని, చేసేదేమీ లేక అంగీకరిస్తున్నాని చెప్పారు. వైసిపి పాలనలో అప్పటి కమిషనర్ బి.శ్రీనివాసరావు చేసిన చట్ట వ్యతిరేక చర్యల పట్ల తాను ప్రభుత్వానికి ఫిర్యాదు కూడా చేశానన్నారు. డ్రెయినేజీల నిర్మాణం సరిగా లేదని కాంట్రాక్టర్‌ను ప్రశ్నిస్తే 'నీకు చేతనైన పని చేసుకో' అని అన్నారని వాపోయారు. ఎన్నో అవమానాలు దిగమింగి విధులు నిర్వహిస్తున్నానని అన్నారు.



కౌన్సిల్ సమావేశంలో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ, చైర్‌పర్సన్ లక్ష్మీతులసి

అభివృద్ధితో పట్టణ రూపురేఖలు మారుస్తాం : ఎమ్మెల్యే కన్నా

ప్రజాశక్తి - సత్తెనపల్లి టౌన్

పట్టణ రూపురేఖలు మార్చేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. శనివారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో చైర్‌పర్సన్ సిహెచ్ లక్ష్మీతులసి అధ్యక్షతన నిర్వహించగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధికి చిరునామాగా పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతానన్నారు. రాజకీయాలు ఎన్నికల వరకేనని, ఇప్పుడు రాజకీయాలకు అతీతంగా కలసి పనిచేద్దామని చెప్పారు. పట్టణానికి అవసరమైన నిధులు తెప్పించి అభివృద్ధికి బాటలు వేస్తామన్నారు. ఈ సందర్భంగా 31 అంశాలను కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించింది.

అత్యవసర పరిస్థితిలో ప్రథమ చికిత్సపై శిక్షణ

ప్రజాశక్తి- మాచర్ల రూరల్



జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న అతిథులు

రోటరీ క్లబ్ ఆఫ్ మాచర్ల, పద్మావతి నర్సింగ్ హోమ్ ఆధ్వర్యంలో కెసిపి యాజమాన్యం సహకారంతో బేసిక్ లైఫ్ సపోర్ట్, ఫస్ట్ ఎయిడ్ పై ఓరియంటేషన్, ట్రైనింగ్ కార్యక్రమం స్థానిక వెలగపూడి లక్ష్మణ్ దత్తు ఆడిటోరియంలో శనివారం జరిగింది. హార్ట్ ఎటాక్, స్పృహను కోల్పోవడం, పెరాలసిస్, పాముకాటు, కుక్క కాటు, రోడ్డు ప్రమాదాలు సంభవించినప్పుడు, బ్రెయిన్ ఎటాక్ జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి డాక్టర్ అల్లం వెంకటేష్, డాక్టర్ మందలపు మౌనిక, డాక్టర్ మారేపల్లి భవ్యశ్రీ వివరించారు. ఒకేషనల్, పలనాడు, కృష్ణవేణి, ప్రతిభ కాలేజీ విద్యార్థులకు, కమ్యూనిటీ, ప్రాథమిక హెల్త్ సెంటర్లకు సంబంధించిన హెల్త్ అసిస్టెంట్లకు శిక్షణిచ్చారు. కె.సిపి జనరల్ మేనేజర్ వెంకటరమణ, హెచ్ఆర్ శ్రీనివాసరావు, రోటరీ క్లబ్ డిస్ట్రిక్ట్ 3150 డిప్యూటీ గవర్నర్ డాక్టర్ కొండవీటి రామకోటయ్య, లబ్బర్ అధ్యక్షులు కొండవీటి కష్ణకుమారి, సెక్రటరీ నిమ్మగడ్డ సురేఖ, ట్రెజరర్ అన్నపురెడ్డి లక్ష్మి, ప్రోగ్రాం కన్వీనర్ మారేపల్లి లక్ష్మీనారాయణ, పిన్నెల్లి జైసింహారెడ్డి, రోటరీ సభ్యులు పటాన్ నాగూర్‌వలి, తుమ్మల సత్యప్రసాద్, అన్నపురెడ్డి నాగార్జునరెడ్డి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

17 మంది జెఎన్‌టియు విద్యార్థులకు ఉద్యోగాలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట మండలం కాకాని పరిధిలోని జెఎన్‌టియు కళాశాలలో సాఫ్ట్‌వేర్ కంపెనీ గెలాక్సీ సొల్యూషన్స్ నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో తమ కళాశాలకు చెందిన 17 మంది ఉద్యోగాలు సాధించారని ప్రిన్సిపాల్ సిహెచ్ శ్రీనివాసరావు శనివారం తెలిపారు. గత నెల 29,30 తేదీల్లో నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో 50 మందికిపైగా విద్యార్థులు పాల్గొనగా 17 మందికి ఉద్యోగావకాశాలు వచ్చాయన్నారు. వీరికి మొదటి ఏడాది వార్షిక వేతనం రూ .5 లక్షలు, రెండవ ఏడాది రూ 7.5 లక్షలు, 3వ ఏడాది రూ.11 లక్షలు ఇవ్వనున్నట్లు కంపెనీ ప్రతినిధులు ప్రకటించారన్నారు. ఎంపికైన వారిని వైస్ ప్రిన్సిపల్, ప్లేసెమెంట్ ఆఫీసర్ డాక్టర్ వై.ఎస్.కిశోర్‌బాబు, విభాగాధిపతులు అభినందించారు.



భారీ వర్షాలపై మంత్రి లోకేష్ సమీక్ష

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి నియోజకవర్గంలో ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ టిడిపి కార్యాలయ కంట్రోల్ రూమ్ ద్వారాఎప్పటికపుడు అధికారులతో పరిస్థితి సమీక్షిస్తున్నారు. వరద ముంపునకు గురైన రత్నాలచెరువు ప్రాంత వాసులకు తక్షణమే సాయం అందించాలని ఆదేశాలు జారీ చేశారు. భారీవర్షం కారణంగా బ్లాక్ అయిన రోడ్లను వెంటనే క్లియర్ చేసి రాకపోకలు పునరుద్దరించాలన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయంలేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అవసరాన్ని బట్టి పునరావాస శిబిరాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.

లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలబడకుండా చూడాలి

ప్రజాశక్తి-గుంటూరు

నగరంలో వర్షం ప్రభావంతో ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అదేశించారు. శనివారం కమిషనర్ ఏటి అగ్రహారం, శాంతినగర్, శ్రీరామ్ నగర్ ప్రాంతాల్లో పర్యటించారు. లోతట్టు ప్రాంతాల్లో నీరు నిల్వకుండా ఇంజినీరింగ్ అధికారులు బెయిలవుట్ చేయాలని, డ్రైన్లలో వ్యర్థాలు అడ్డుపడి నీరు పొంగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాలు తగ్గే వరకూ అధికారులకు సెలవులు రద్దు చేస్తున్నామన్నారు. ప్రజారోగ్య, ఇంజినీరింగ్, పట్టణ ప్రణాళికాధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. త్రాగునీటి సరఫరాలో ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు.

సుందరయ్య కాలనీలోకి చెరువు నీరు

ప్రజాశక్తి -పెదకాకాని

పెదకాకాని శనివారం భారీ వర్షం వల్ల చెరువు నిండి సుందరయ్య కాలనీలో రోడ్లు మునిగి, ఇళ్లల్లోకి నీరు చేరాయి. సిపిఎం మండల కార్యదర్శి ఎన్ శివాజి ఎమ్మార్వో తో మాట్లాడటం వల్ల అధికారులు, సిబ్బంది సుందరయ్య కాలనీ పరిశీలించి బాధితులను లూధరగిరి హైస్కూలు లోకి షిఫ్ట్ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి నన్నపనేని శివాజీ మాట్లాడుతూ పునరావాస కేంద్రం ఏర్పాటు చేసి వారికి భోజనం ఇతర వసతులు కల్పించాలని సుందరయ్య కాలనీలో ప్రాణ నష్టం జరగకుండా పల్లపు ప్రాంతాల ప్రజలను ఎలెక్ట్ చేసి పునరావస కేంద్రాలకు తరలించాలని కోరారు. ఇతర అనేక ప్రాంతాల్లో రోడ్లు జలమయం అయ్యాయని, ఇప్పటికే రైతులు పత్తి మిర్చి వరి లాంటి పైర్లు వేసి ఉన్నారని, ఈ వర్షానికి రైతులు పెద్ద ఎత్తున నష్టపోయే పరిస్థితి ఉందని ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని అన్నారు,

వాగులో కొట్టుకుపోయిన గ్యాస్ బండలు

ప్రజాశక్తి - తాడికొండ

గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు తాడికొండ మండలంలోని లోతట్టు ప్రాంతాలు జలమయ మయ్యాయి. ఇళ్లల్లోకి నీరు చేరడంతో ప్రజలు పలు ఇబ్బందులు పడుతున్నారు. పంట పొలాలు పూర్తిగా నీట మునిగాయి. తాడికొండ, అమరావతి తుళ్లూరు పెదకూర పాడు మండలాలకు రాకపోకలు స్తంభించాయి. లామ్ లో కొండవీటి వాగు పొంగి చప్టా పైకి నీరు ప్రవహించడంతో రాకపోకలకు తీవ్రతరాయం కలిగింది. గ్యాస్ సిలిండర్లు తరలించే వాహనం లాం చప్టాపై తిరగబడటంతో సిలిండర్లు ప్రవాహానికి కొట్టుకొని పోయాయి. ఈ ప్రమాదంలో ఎటువంటి ప్రాణాష్టం జరగలేదు. పోలీసులు ప్రవాహం వద్ద పికెటింగ్ ఏర్పాటు చేశారు.

అంటువ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు

ప్రజాశక్తి - మంగళగిరి : అతి భారీ వర్షాలు వలన ప్రజలు అంటువ్యాధులకు గురికాకుండా తగు జాగ్రత్తలను పాటిస్తూ, అప్రమత్తంగా ఉండాలని స్థానిక మంగళగిరి గణపతి నగర్లోని ఇందిరానగర్ యూపీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పీ అనూష విజ్ఞప్తి చేశారు. భారీ వర్షాలు నేపథ్యంలో ప్రబలే అంటువ్యాధులు, ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి ఆమె వివరించారు. భారీ వర్షాల కారణంగా కలుషితమైన నీరు, కలుషిత ఆహారం తీసుకోవడం వల్ల డయేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులు వ్యాప్తి చెందుతాయన్నారు. ప్రజలు కాచి చల్లార్చిన నీటిని తాగాలని, బయట ఆహారంకు దూరంగా ఉండి, వేడి పదార్థాలను తీసుకోవాలన్నారు. పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకొని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకో వాలన్నారు. వారం రోజులలో డెలివరీ అయ్యే గర్భవతులు, హై రిస్క్ గర్భవతులు ముందు జాగ్రత్తగా హాస్పిటల్లో చేరాలన్నారు. అనారోగ్య లక్షణాలు కనబడితే వైద్యులను సంప్రదించాలన్నారు.

ఎడతెగని వానతో రాజధానికి నిలిచిన రాకపోకలు

ప్రజాశక్తి - తుళ్లూరు


పెదపరిమి వద్ద ఉధృతంగా ప్రవహిస్తోన్న కోటేళ్ల వాగు

శుక్రవారం రాత్రి నుంచి కురుస్తున్న భారీ వర్షాలతో వాగులు పొంగిపొర్లుతున్నాయి. మండలంలోని పెదపరిమి వద్ద కోటేళ్లవాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. ఎడతెరిపి లేని వర్షం కారణంగా వాగు పొంగి ప్రవహిస్తోంది. దీంతో రాజధానికి రాకపోకలు నిలిచి పోయాయి. గుంటూరు పరిసర ప్రాంతాల నుంచి రాజధాని అమరావతి లోని సచివాలయం, హైకోర్టుకు, ఇతర ప్రభుత్వ కార్యాలయాలకు రాకపోకలు సాగుతుంటాయి. వాగుల ఉధృతి కారణంగా రాజధానికి చేరుకోలేని పరిస్థితి ఏర్పడింది. కోటేళ్లవాగుపై ఉన్న లో లెవెల్ చప్టా మీదుగా వరద నీరు ప్రవహిస్తోంది.దీంతో గుంటూరు - తుళ్లూరు ప్రధాన రహదారిపై పెద్ద ఎత్తున నీరు ప్రవహిస్తూ సమీపంలోని పంట పొలాల్లోకి చేరడంతో పత్తి, మినుము, కూరగాయలు నీట మునిగాయి. కోటేళ్ల వాగుతో పాటు పెదపరిమి - నెక్కల్లు మధ్య, పెదపరిమి - నీరుకొండ, పెదపరిమి - మోతడక మధ్య వాగులు, తాడికొండ మండలంలోని లాం వద్ద వాగు పొంగిపొర్లుతున్నాయి. దశాబ్దాల కాలంగా అధిక వర్షాలవల్ల వాగులు పొంగి రవాణా వ్యవస్థకు ఆటంకం కలగడంతో పాటు పంట నష్టం, ప్రాణనష్టం జరిగినా పాలకులు శాశ్వత ప్రాతిపదికన నష్ట నివారణ చర్యలు తీసుకోవడం లేదని పెదపరిమికి చెందిన రైతు సరిపూడి సాంబశివరావు అన్నారు. రాజధాని నిర్మాణం నుంచి మినహాయించడంతో పెడపరిమిలో పంటల సాగు యధావిధిగా జరుగుతోందని, వాగులు పొంగి పంటలను ముంచెత్తడం వల్ల పంట నష్టం వాటిల్లుతోందని ఆవేదన వెలిబుచ్చారు. వాగులపై ఉన్న లోలెవెల్ చప్టాలను హై లెవెల్ చప్టాలుగా అభివృద్ధి చేస్తామని చెప్పిన మాటలు కార్యరూపం దాల్చడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. దొండపాడు, తుళ్లూరు, ఎదపరిమి, నేలపాడు తదితర గ్రామాల్లో సైడ్ కాల్వల్లో నీరు ప్రధాన రహదారిపై ప్రవహిస్తోంది. తుళ్లూరు లోని ఆర్టీసీ బస్టాండ్కు సమీపంలోని తూర్పు వీధి వద్ద వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది.


ఉద్దండరాయునిపాలెం వద్ద సీడ్ యాక్సెస్ రోడ్డుపైకి చేరిన నీరు

సీడ్ యాక్సెస్ రోడ్డుపైకి.. : ఉద్దండరాయునిపాలెం, లింగాయపాలెం వద్ద సీడ్ యాక్సెస్ రోడ్డుపైకి పెద్ద ఎత్తున వర్షం నీరు చేరింది. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. విట్ యూనివర్సిటీ, తుళ్లూరులోని టిడ్కో గృహాల వద్ద కనెక్టివిటీ రోడ్లుపై నీరు ప్రవహిస్తోంది. సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో నీరు నిలిచిపోతోంది. దొండపాడు టిడ్కో గృహాలకు వెళ్లే రోడ్డుపై గుంతలలోకి నీరు చేరడంతో లబ్ధిదారులు రాకపోకలు సాగించడం కష్టంగా మారింది.


దొండపాడులో రోడ్లపై నీరు

జంగిల్ క్లియరెన్స్ కు ఆటంకం..: రాజధానిలో జంగిల్ క్లియరెన్స్ కు వర్షం వల్ల ఆటంకం ఏర్పడింది. భారీ యంత్రాలు బురదలో కూరుకుపోయే ప్రమాదం ఉన్నందున పనులను నిలిపివేశారు.

భారీ వర్షంతో అప్పాపురం కెనాల్కు గండ్లు

ప్రజాశక్తి చేబ్రోలు : శనివారం మండలంలో ఉదయం నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షంతో శివారు ప్రాంతాలు నీటము నిగాయి. మండల పరిధిలో జాగర్లమూడి లాకుల నుంచి వచ్చే అప్పాపురం కెనాల్ అతి భారీ వర్షంతో పొంగి పొర్లి అనేక చోట్ల గండ్లు పడ్డాయి. పాత రెడ్డిపాలెం గ్రామం ప్రక్కన లేమల్లెపాడు వెళ్లే రోడ్డులో కాలువ వంతెన సమీపంలో 200 నుంచి 300 మీటర్ల పొడవులో కాలువ కట్టకు మూడు చోట్ల గండ్లు పడటంతో నీరు ఇళ్లలోకి చేరింది. .గ్రామ ప్రజల నివాస గృహాల్లోకి నీళ్ళు చేరుకోవడంతో సమస్య తీవ్రతను అధికారులు తెలుసుకొని పరిశీలించారు. సమస్యను పరిష్కరిస్తామని తహశీల్దార్ శ్రీనివాస్ శర్మ, ఎంపీడీవో బాబురావు అన్నారు.



చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు వార్షిక నివేదిక విడుదల

ప్రజాశక్తి-గుంటూరు



చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక నివేదికను గుంటూరు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి శనివారం విడుదల చేశారు. ఈసందర్భంగా బ్యాంకు చైర్మన్ కె.ప్రమోద్ కుమార్‌రెడ్డి, ఇతర బ్యాంకు అధికారుల సమక్షంలో కలెక్టర్ నాగలక్ష్మి బ్యాంక్ బోర్డు డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 8 జిల్లాల్లోని 265 శాఖల ద్వారా 29.50 లక్షల మంది ఖాతాదారులకు సేవలందిస్తూ, గత ఆర్థిక సంవత్సరం రూ.21,444కోట్ల వ్యాపారంతో అత్యుత్తమ ఫలితాలు సాధించిన సిజిజిబి నిర్వహణాధికారులకు, సిబ్బందికి అభినందనలు తెలిపారు. కేంద్రప్రభుత్వం 50శాతం, రాష్ట్ర ప్రభుత్వం 15శాతం, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 35శాతం వాటాతో ప్రభుత్వ రంగ బ్యాంకు అయిన సిజిజిబి ప్రభుత్వ ప్రాయోజిత పథకాలను అమలు చేయడంలో క్రియాశీల పాత్ర పోషిస్తుందన్నారు. బ్యాంక్ మొత్తం రుణాలలో 91శాతం వాటాను ప్రాధాన్యతా రంగం కింద కలిగి ఉండడాన్ని కలెక్టర్ ప్రశంసించారు. బ్యాంక్ చైర్మన్ ప్రమోద్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మాపనితీరుపై కస్టమర్లు ఉంచిన నమ్మకానికి ఈ ఫలితాలు నిదర్శనమని అన్నారు. ఈ విజయాలు బ్యాంకు సిబ్బంది నిబద్ధత, అంకితభావాన్ని ప్రతిబింబిస్తున్నాయని చెప్పారు. కార్యక్రమంలో ఆర్‌బిఐ నుండి నామినీ డైరెక్టర్ కె.సంతోష్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుండి ఎ.రవికుమార్, ఎస్.శ్రీనివాస్, సిజిజిబి జనరల్ మేనేజర్ పి.మారుతీరామ్ పాల్గొన్నారు.

ట్రైబల్స్ ఛారిటబుల్ ట్రస్ట్ వితరణ

ప్రజాశక్తి-తెనాలిరూరల్ :ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు నేపథ్యంలో శనివారం ట్రైబల్స్ ఛారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకురాలు రావూరి అంజలి కొలకలూరులోని నిరుపేద గిరిజనులకు బియ్యం పంపిణి చేశారు. రైల్వే స్టేషన్, కాల్వకట్టలపై తాత్కాలికంగా నివాసాలు ఏర్పరుచుకున్న ఆయా కుటుంబాలకు ప్లాస్టిక్ పట్టాలను, నందివెలుగు కాల్వకట్టపై నిర్వాసిత కుటుంబాలకు ఆహారపొట్లాలను అందించినట్లు అంజలి తెలిపారు. కార్యక్రమంలో ఇంటూరి విజయ భాస్కర్, రాయుడు పాల్గొన్నారు.

విజయ హెల్త్‌కేర్ ట్రస్ట్ వితరణ

ప్రజాశక్తి - మంగళగిరి

గత రెండు రోజుల నుంచి కుండపోతగా కురుస్తున్న వర్షం కారణంగా మంగళగిరి రత్నాల చెరువు ఎస్‌టి కాలనీలో ఇళ్లల్లోకి నీరు చేరి కనీసం వంట కూడా చేసుకోలేని దుస్థితిలో ఉన్న నిరుపేదలకు ముక్కామల నిర్మల కుటుంబ సభ్యుల సౌజన్యంతో విజయ హెల్త్ కేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో కాటూరి శ్యామ్ ట్రస్ట్ ఫౌండర్ కాగితాల స్వాతి గౌడ్, దుర్గా తదితరులు పాల్గొన్నారు.

ఆహార పొట్లాలు అందజేసిన తెలుగుయువత

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి ఎమ్మెల్యే ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో రెండు రోజుల నుంచి భారీగా కురుస్తున్న వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాలైన రత్నాల చెరువు 21, 22 వార్డులలో వరద ముంపుకు గురైన ప్రాంతాలలో అక్కడ ప్రజలకు తెలుగు యువత ఆధ్వర్యంలో ఆహారాన్ని అందించడం జరిగింది.

మృతురాలి కుటుంబానికి రూ. ఐదు లక్షల పరిహారం

ప్రజాశక్తి-మంగళగిరి : మంగళగిరి కొత్తపేటలో కొండచరియలు విరిగిపడి మృతి చెందిన నాగరత్నమ్మకు రూ. 5 లక్షల పరిహారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. రాష్ట్ర మంత్రి నారా లోకేష్ చొరవతో రూ. 5 లక్షల పరిహారం ప్రకటించడం జరిగింది.

పింఛన్లు పంపిణీ చేసిన మాజీమంత్రి ఆలపాటి

ప్రజాశక్తి - తెనాలి

పట్టణంలోని 19, 20, 36 వార్డులలో సామాజిక భద్రత పింఛన్లను మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆలపాటి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేదల అభ్యున్నతి కోసం ఎంతగానో కృషి చేస్తుందన్నారు. వాతావరణం ప్రతికూలంగా ఉన్నప్పటికీ పేదల కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ బి శేషన్న, కౌన్సిలర్ దేసు యుగంధర్, మాజీ కౌన్సిలర్ పి బాలచంద్రుడు ఉన్నారు.

తెనాలి డ్రైయినేజీ వ్యవస్థను పరిశీలించిన మంత్రి

ప్రజాశక్తి-తెనాలిరూరల్

వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. పట్టణంలో కురిసిన భారీ వర్షాలకు జలమయమమైన రోడ్లను శనివారం మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న తో కలసి పరిశీలించారు. వర్షం కారణంగా పట్టణంలో తలెత్తిన డ్రైనేజీ సమస్యలను పర్యవేక్షించారు. సమస్యాత్మక ప్రదేశాల్లో మున్సిపల్ సిబ్బందిని అప్రమత్తం చేసి పట్టణ పౌరులు ఎటువంటి ఇబ్బందులకు గురికాకుండా జాగ్రత్తచర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. అనంతరం మనోహర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాలు మేరకు జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేసామన్నారు. అల్పపీడనం కారణంగా భారీ వర్షాలు కురిసే సూచనలున్నాయని తెలిపారు. లోతట్టు ప్రాంతాలు జలమయమైన కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అధికారులతో ఉన్నతస్థాయి సుమావేశం నిర్వహించి జిల్లా కలెక్టర్ స్థాయిలో పలు సూచనలు చేసామన్నారు. సోషల్ వెల్ఫేర్ విద్యార్థులను మున్సిపల్ పరిధిలో సురక్షిత ప్రాంతాలకు తరలించామని, ప్రజలు అత్యవసర సేవలనిమిత్తం మున్సిపల్ కమిషనర్ ను నేరుగా ఫోన్లో సంప్రదించవచ్చున్నారు. వరద బాధితులకు అవసరమైన ఔషధాలు, నిత్యావసరాలు ప్రభుత్వం తరపున ఉచితంగా పంపిణీ చేస్తామన్నారు. అల్పపీడనం కళింగపట్నంలో తీరందాటే సమయంలో ఈ రోజు కూడా భారీ వర్షం కురిసే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

విజ్ఞాన్స్, న్యూకాన్ ఏరోస్పేస్‌ల మధ్య ఒప్పందం



ఒప్పందపత్రాలు మార్చుకుంటున్న నాగభూషణ్, తిలక్

ప్రజాశక్తి-గుంటూరు

వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ-హైదరాబాద్‌లోని న్యూకాన్ ఏరోస్పేస్ ప్రైవేట్ లిమిటెడ్‌ల మధ్య అవగాహన ఒప్పందం కుదిరిందని యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ పి.నాగ భూషణ్ తెలిపారు. ఎన్ఏపీ ఎల్ ఆర్అండ్‌డీ జనరల్ మేనేజర్ జేఎల్‌పీ తిలక్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ శనివారం ఒప్పందపత్రాలు మార్చుకున్నారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఈ ఒప్పందం వలన ఏరోస్పేస్ ఇంజినీరింగ్, డిఫెన్స్ టెక్నాలజీలకు సంబంధించిన రంగాలలో ఉమ్మడిగా పరిశోధనలు చేయడంతో పాటు డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్‌లను సులభతరం చేయవచ్చని అన్నారు. ప్రస్తుతం పరిశ్రమలు ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించడం, వాటికి వినూత్న పరిష్కారాలను అభివృద్ధి చేయడంలో ఉమ్మడిగా కృషి చేస్తామన్నారు. విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకుల్లో నైపుణ్యాభివృద్ధిని పెంపొందించడానికి ఉమ్మడి శిక్షణా కార్యక్రమాలు, వర్క్‌షాప్‌లు, సెమినార్‌లు మరియు ఇండస్ట్రీ-అకాడెమియా ఇంటరాక్షన్స్‌ను నిర్వహిస్తామన్నారు. వీటితో పాటు విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ అవకాశాలను అందించడం, ప్రాక్టికల్ ఇండస్ట్రీ అనుభవాన్ని అందించడంతో పాటు వత్తిపరమైన వద్ధిని పెంపొందిస్తామన్నారు. కార్యక్రమంలో ఎన్ఏపీఎల్ హెచ్ఆర్ విభాగాధిపతి అరవింద్ కుమార్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, వర్సిటీలోని ఆయా విభాగాల డీన్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రొఫెసర్ ఆళ్ల శ్రీవాణికి అంతర్జాతీయ అవార్డు

ప్రజాశక్తి - పెదనందిపాడురూరల్



అవార్డు అందుకుంటున్న శ్రీవాణి

నంబూరు వివిఐటి కళాశాల ప్రొఫెసర్, పెదనందిపాడు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ గుర్రం వీరరాఘవయ్య సతీమణి డాక్టర్ ఆళ్ల శ్రీవాణి ఇంటలెక్చ్యువల్ ప్రాపర్టీ రైట్ అండ్ ఇన్నోవేషన్ అవార్డు అందుకున్నారు. ఆగష్టు 30,31 తేదీల్లో భువనేశ్వర్‌లో ఉయ్ గ్రో రీసెర్చ్ ఫౌండేషన్ మరియు కెఎంబిబి కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మేథో సంపత్తి హక్కులు మరియు ఆవిష్కరణల సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిధిగా వివిఐటి కళాశాల నుండి శ్రీవాణి హాజరయ్యారు. సమావేశంలో ఎన్‌క్రిప్టెడ్ క్వాంటమ్ కంప్యూటర్ విత్ క్వాంటమ్ మెకానిక్స్ అనే అంశము గురించి దేశ, విదేశాల డెలిగేట్స్ సమక్షంలో శ్రీవాణి ప్రజెంట్ చేశారు. ఈ సందర్భముగా శ్రీవాణికి సమావేశ నిర్వాహకులు డాక్టర్ రమేష్ చంద్ర అవార్డును బహుకరించారు. ఇప్పటికే ఎన్నో జాతీయ, అంతర్జాతీయ అవార్డులు పొందిన డాక్టర్ ఆళ్ల శ్రీవాణి మాట్లాడుతు తనకు ఈ అవార్డు రావటం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు. శ్రీవాణికి వి.వి.ఐ.టి ఛైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ తదితరులు అభినందనలు తెలిపారు.

కౌమార దశ ప్రభావాలపై సదస్సు


మాట్లాడుతున్న డాక్టర్ పెట్రీషియా

ప్రజాశక్తి-గుంటూరు : స్థానిక లక్ష్మీపురంలోని అభ్యుదయ మహిళా కాలేజిలో 'కౌమార దశ-విద్యార్థినులపై ప్రభావం- పరిష్కారాలు' అనే అంశంపై స్థానిక రింగు రోడ్డులోని సూర్యదేవర కళ్యాణ మండపంలో సెమి నార్ నిర్వహించారు. ఈ సమినార్‌లో డాక్టర్ బి.పెట్రీషియా మాట్లాడుతూ విద్యార్థులకు పిసిఒబి ప్రాబ్లమ్స్, ఇంటర్ చదివే విద్యార్థులు ఒత్తిడిని అధిగమించటంపై ప్రసంగించారు. మోటివేషన్ స్పీకర్ డాక్టర్ ఆరుద్ర విద్యార్థులకు సానుకూల ధృక్పదం, గోల్ ఫిక్సింగ్, ఇగో మేనేజ్‌మెంట్, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్య క్రమంలో కళాశాల యాజమాన్యం తరపున బిఎస్ఆర్‌కె ప్రసాద్, బి.రోహిణిదేవి పాల్గొన్నారు.

దేశం గర్వించదగ్గ శాస్త్రవేత్త తల్లం విజయ్ కుమార్

రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్

ప్రజాశక్తి-గుంటూరు


విజయ్‌కుమార్‌ను అభినందిస్తున్న రాజశేఖర్, బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి తదితరులు

ఐఏఎస్ అధికారిగా వివిధ హోదాలలో పని చేసినా గానీ దేశంలో రైతు బాగుంటేనే వ్యవస్థ బాగుంటు ందన్న ఆలోచనతో రైతు సాధికార సంస్థ ద్వారా సాంప్రదాయ వ్యవసాయానికి విశేషంగా కృషిచేసిన విశ్రాంత ఐఏఎస్ అధికారి తల్లం విజయ్ కుమార్ దేశం గర్వించదగ్గ వ్యవసాయ శాస్త్రవేత్త అని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్ పేర్కొన్నారు. బొమ్మిడాల శ్రీకృష్ణ మూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక రింగురోడ్డులోని హోటల్ వెల్కమ్ సమావేశ మందిరంలో సాంప్రదాయ వ్యవసాయ పరిశోధనలలో విశేషంగా కృషి చేసినందుకు పోర్చుగీస్ దేశం ప్రతిష్టాత్మకమైన 'గుల్బెన్ కియన్' అవార్డు అందించిన సందర్భంగా సత్కార సభ నిర్వహించారు. సభకు బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి, ఇండియన్ టుబాకో అసోసియేషన్ అధ్యక్షులు పోలిశెట్టి శ్యాంసుందర్ అధ్యక్షత వహించారు. రైతు నేస్తం ఎడిటర్ పద్మశ్రీ వై.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటివరకు మౌలికమైన వాతావరణ మార్పులను అధ్యయనం చేస్తూ రసాయనాల భారి నుండి భూమిని కాపాడుకునే ప్రయత్నాలు చేయకపోవడం దురదృష్టకరమన్నారు. ఐటిసి వైస్ ప్రెసిడెంట్ కె.కృష్ణకుమార్ మాట్లాడుతూ గ్లోబల్ ప్రోగ్రెస్ కోసం నోబెల్ బహుమతితో సమానమైన గుల్బెంకియన్ అవార్డు కోసం 117 దేశాలు పోటీ పడగా విజయ్ కుమార్‌కు ఈ అవార్డు ప్రకటించటం దేశంతో పాటు తెలుగు వారందరికీ గర్వకారణం అన్నారు. సత్కారం అందుకున్న టి విజయకుమార్ మాట్లాడుతూ ప్రపంచ దేశాల వ్యవసాయాన్ని విషపూరితమైన రసాయనాల బారి నుండి కాపాడే ఉద్దేశంతో ఏపీ సీఎన్ఎఫ్ ద్వారా సాంప్రదాయ వ్యవసాయం వైపు మార్చేలా అభివద్ధి చెందిన దేశాల శాస్త్రవేత్తలతో కలిసి కృషి చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఫార్చ్యూన్ మురళి పార్క్ యండి ముత్తవరపు మురళీకృష్ణ, పలువురు ఐసిఎంఆర్ శాస్త్రవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

నగరంలో ముంచెత్తిన వాన

లోతట్టు ప్రాంతాలు మునక - మూతపడ్డ విద్యా, వ్యాపారసంస్థలు


కంకరగుంట ఆర్‌యుబిని మూసివేస్తున్న పోలీసులు


పట్టాభిపురం వద్ద రోడ్డుపై నిలిచిన వర్షపు నీరు



కంకరగుంట బ్రిడ్జి వద్ద నిలిచిన వర్షపు నీరు

ప్రజాశక్తి-గుంటూరు


బాలాజీ నగర్‌లో నీట మునిగిన బైక్‌లు

ఎడతెరిపి లేని భారీ వర్షం..బయటకు వెళ్లే పరిస్థితి లేదు..ఎటు చూసినా నీరు. నీట మునిగిన వాహనాలు. స్కూళ్లు..కాలేజిలు, వాణిజ్య సంస్థలు బంద్.. ఇదీ గుంటూరు నగరంలో శనివారం కురిసిన వర్షంతో పరిస్థితి. బంగాళా ఖాతంలో అల్పపీడనం ప్రభావంతో గత రెండ్రోజులుగా, ముఖ్యంగా శనివారం కురిసిన అతిభారీ వర్షంతో గుంటూరు నగరంలో జనజీవనం స్థంభించింది. శనివారం వేకువ జాము నుండి ఎడతెరిపి లేకుండా భారీ వర్షం కురిసింది. ఉద్యోగాలు, వివిధ పనులతో బయటకు వెళ్లాల్సిన వారు బయటకు రాలేకపోయారు. రోడ్లు, లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. ద్విచక్ర వాహనాలు, కార్లు పెద్ద సంఖ్యలో నీళ్లలో చిక్కుకున్నాయి. అపా ర్ట్‌మెంట్ల సెల్లార్లు పూర్తిగా నీటితో మునిగి పోయాయి. పీకలవాగు పరిసర ప్రాంతాలు నీటిమయం అయ్యాయి. కంకరగుంట ఆర్‌యుబి నీటితో నిండి పోవటంతో దానిని పట్టాభిపురం పోలీసులు ముందు జాగ్రత్తగా మూసివేశారు. సాయంత్రం 8 గంటల వరకూ కంకరగుంట పరిసర ప్రాంతాల్లో మోకాలు లోతు నీరు ఉండటంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. పాత గుంటూరులోని పలు కాలనీలు, స్వర్ణభారతి నగర్, సుందరయ్య నగర్, నేతాజి నగర్, శారదా కాలనీ, రాజీవ్ గాంధీ నగర్ దాదాపు అన్ని ప్రాంతాల్లో నూ భారీగా వర్షపు నీరు చేరింది. సరైన రోడ్లు, డ్రైన్లు లేకపోవటంతో శివారు ప్రాంతాల్లోని కాలనీల పరిస్థితి మరింత దయనీయంగా మారింది. అలాగే డొంక రోడ్డు వద్ద మూడువంతెనల కింద నీరు రావటంతో రాకపోకలు నిలిచి పోయాయి. సెల్లార్లలోని చేరిన నీటిని మోటార్లతో బయటకు పంపిం చారు. వందల సంఖ్యలో ద్విచక్ర వాహనాలు, కార్ల ఇంజిన్లలో నీరు చేరి స్టార్ట్ కాక మొండి కేశాయి. రోడ్ల పక్కన ప్రతి రోజూ వ్యాపారం చేసుకునే కూరగాయలు, పండ్లు, ఇతర వ్యాపా రాలు నిలిచిపోయాయి. వారి వాహనాలు వర్షంలో మునిగి దెబ్బతిన్నాయి. లోతట్టు ప్రాంతాల్లో ఇళ్లలోకి నీరు రావటంతో వాటిని ఎత్తిబయట పోశారు. సాయంత్రానికి వర్షం తగ్గటంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.


వర్షంతో ఆగిన కారును తోస్తున్న పోలీసులు

భారీ వాన.. తడిచి ముద్దయిన తాడేపల్లి..

పలు ప్రాంతాల్లో ఇళ్లల్లోకి వర్షపునీరు







ప్రజాశక్తి-తాడేపల్లి: ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో శనివారం తాడేపల్లి తడిసి ముద్దయ్యింది. పలు ప్రాంతాల్లో ఇళ్లల్లోకి వర్షం నీరు వచ్చి చేరింది. కొండచెరియలు విరిగి పడి ఓ ఇల్లు ధ్వంసమైంది. ఆస్తి నష్టం సంభవించింది. వర్షం వల్ల పోతురాజుస్వామి గుడి వద్ద ఇళ్లల్లోకి వర్షం నీరు వచ్చి చేరింది. ఇళ్లల్లోకి వచ్చిన నీటిని బకెట్లతో తోడి బయటకు పోస్తున్నారు. సిపిఎం పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు, పట్టణ నాయకులు వేముల దుర్గారావు తాడేపల్లి వివిధ ప్రాంతాల్లో కాలనీల్లోకి వచ్చిన వర్షం నీటిని వెంటనే బయటకు పంపించాలని అధికారులను కోరారు. సాయంత్రమైనా అధికారులు దీనిపై చర్యలు తీసుకోలేదు. పలువురు బాధితులను పరామర్శించారు. బోటుయార్డు వద్ద పుష్కర కాలనీ బాధితుల ఇళ్లల్లోకి వర్షం నీరు వచ్చి చేరింది. బాధితులు ఇళ్లల్లో కూర్చోవడానికి కూడా వీల్లేకుండా మోకాళ్ల లోతు నీరు ఇళ్లల్లోకి చేరవడంతో ఇంట్లో ఉన్న సామన్లు పైకి ఎక్కించి అవస్థలు పడుతున్నారు. పొయ్యి మీద కుండ ఎక్కే పరిస్థితి కూడా ఇక్కడ కానరావడంలేదు. తాడేపల్లి పోలీస్‌స్టేషన్ వెనుక ప్రాంతంలో శివమణి ఇంటిపై కొండచెరియలు విరిగి పడటంతో ఇంటి రేకుల పైకప్పు ధ్వంసమైంది. ప్రభుత్వం ఆదుకోవాలని బాధితురాలు కోరింది. ప్యారీ కంపెనీ ఆవరణలో నివశిస్తున్న పేదల ఇళ్లల్లోకి వర్షం నీరు వచ్చి చేరడంతో దిక్కుతోచని పరిస్థితిలో బాధితులు ఉన్నారు. తమకు నిత్యాసవరాలు అందజేసి ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు. రన్నింగ్ రూమ్ సెంటర్‌లోని వడ్డెర పాలెంలో వర్షం నీరు రోడ్లను ముంచెత్తింది. ప్రకాష్‌నగర్ డ్రైవర్స్ కాలనీ నీటమునిగింది. కాలనీ సమీపంలోని చెరువు నిండి పొంగిపొర్లడానికి సిద్ధంగా ఉంది. అదే జరిగితే ఈ కాలనీ మొత్తం ఇబ్బందులు పాలయ్యే పరిస్థితి ఉంది. బైపాస్‌రోడ్డు అండర్ పాస్ వద్ద మోకాళ్ల లోతు వర్షం నీరు చేరింది. ఈ ప్రాంతంలో డ్రైనేజీలు పొంగి పొర్లడంతో ఈ పరిస్థితి నెలకొంది. తహశీల్దార్ కార్యాలయం సమీపంలోని సెంట్రల్ వేర్ హౌసింగ్ గోడౌన్స్‌లోకి పెద్దఎత్తున వర్షం నీరు చేరింది. మరో అడుగు మేరు నీరు చేరితే నిల్వ ఉన్న ధాన్యం పాడయ్యే పరిస్థితి ఉంది. ఎంటిఎంసి కమిషనర్, మున్సిపల్ డిఇ తాడేపల్లి మహానాడు తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఇళ్లల్లోకి వచ్చిన నీటిని, కాలనీల్లోకి వచ్చిన నీటిని బయటకు పంపించే ఏర్పాట్లు త్వరితగతిన చేస్తామని చెప్పారు.

ప్రకాశం బ్యారేజీ వద్ద పోటెత్తిన వరద : నాగార్జునసాగర్, పులిచింతల నుంచి నీరు విడుదల కావడంతో పాటు రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు బ్యారేజీకి వరద నీరు పోటెత్తుతుంది. 3.24 లక్షల క్యూసెక్కుల



నీరు బ్యారేజీ వద్దకు వచ్చి చేరుతుంది. బ్యారేజీకి ఉన్న 70 గేట్లు ఎత్తి 3.20 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తునట్లు బ్యారేజీ ఎఇ దినేష్ తెలిపారు. కృష్ణా పశ్చిమ, తూర్పు, ఏలూరు, రైవస్ కాలువలకు 16 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తుననట్లు తెలిపారు. తాడేపల్లి సిఐ కల్యాణరాజు మహానాడు కరకట్ట వద్ద పరిస్థితిని సమీక్షించారు.



ప్రమాదకరంగా కొండవీటి వాగు ఉధృతి : మంగళగిరి నియోజకవర్గంలో రైతుల దుఖ:దాయని పేరుగాంచిన కొండవీటి వాగు భారీ వర్షాలతో ఉధృతంగా ప్రవహిస్తోంది. వరదనీటిని కొండవీటి వాగుపై నిర్మించిన లిఫ్ట్ ద్వారా అధికారులు డంప్ చేస్తున్నారు. గత నాలుగేళ్ల కాలంలో పంపులు పని చేయడం ఇదే మొదటిసారి. ప్రమాదకర పరిస్థితుల్లో వాగు ఉధృతి ఉండడంతో అధికారులు యుద్ధ ప్రాతిపదికన ఈ చర్యలు చేపట్టారు. నవులూరు వద్ద వాగుకు సంబంధించి మట్టితో అడ్డుకట్ట వేయడంతో వాగు ఉధృతి పెరిగిందని రైతులు చెబుతున్నారు.